అంగన్‌వాడీలకు ఆహార పదార్థాలు చేరాలి : కలెక్టర్

నెల్లూరు (వైద్యం), జనవరి 3 : జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు ఆహార పదార్థాలు గురువారం సాయంత్రానికి చేరాలని కలెక్టర్ హరినారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం రాత్రి కలెక్టర్ వెబ్ ఎక్స్ ద్వారా జిల్లా అధికారులతో మాట్లాడారు. శుక్రవారం బాలింతలు, గర్భిణులు, పిల్లలకు పౌష్టికాహారం అందించాల్సి ఉందని, దీనికి అనుగుణంగా బియ్యం, పప్పు, గుడ్లు, నూనె ఆయా కేంద్రాలకు చేర్చాలన్నారు. వీటి పర్యవేక్షణ బాధ్యతను ఎంఆర్‌వో, ఎంపీడీవోలు చేపట్టాలని సూచించారు.

అక్కాచెల్లెళ్లు అంటూనే మోసం చేస్తారా!?

మూడు వారాలుగా సమ్మె చేస్తుంటే స్పందించరేం
ఇచ్చిన హామీలు జగన్ నెరవేర్చాలి
అంతవరకు మా సమ్మె ఆగదు
స్పష్టం చేసిన అంగన్‌వాడీలు

నెల్లూరు (వైద్యం) జనవరి 3 : తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అంగన్వాడీలు చేస్తున్న సమ్మె ఉగ్రరూపం దాల్చుతోంది. 23 రోజులుగా ఆందోళన చేస్తున్నా పాలకుల నుంచి ఎటువంటి స్పందన లేకపోగా ఆంక్షలు విధించడమై భగ్గుమంటున్నారు. క్షేత్రస్థాయిలో శిశు పోషణ, గర్భిణులకు ఆరోగ్యం, పౌష్టికాహారం అందించడంలో అంగన్‌వాడీలు క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. అలాంటి వారికి ఎలాంటి ఉద్యోగ భద్రత, గౌరవప్రదమైన జీతం మాత్రం అందడం లేదు. జీవో నెం.18 ప్రకారం అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం 2018లో అంగన్‌వాడీల వేతనం రూ.10,500, మినీ అంగన్‌వాడీలు, హెల్పర్లకు వేతనం రూ.7వేలు చేసింది. 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చాక జీవో నెం.13 జారీ చేస్తూ అంగన్‌వాడీల వేతనం మరో రూ.1000 పెంచింది. గత డిసెంబరులో 12వ తేదీన అంగన్‌వాడీల సమ్మె చేపట్టడంతో ఇప్పటికే రూ.4500 పెంచినట్లు ప్రభుత్వం వెల్లడించింది. దీనిపై అంగన్‌వాడీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యలు పరిష్కరించకపోగా ఇలాంటి తప్పుడు ప్రకటనలు చేయడంపై మండిపడుతున్నారు. జిల్లాలో 2,934 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా, 5400 మంది అంగన్‌వాడీలు పని చేస్తున్నారు.

ప్రభుత్వం వైఖరి మారాలి



23 రోజులుగా అంగన్‌వాడీలు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం ఇంతవరకు సానుకూలంగా స్పందించక పోవటం దుర్మార్గం. ఐసీడీఎస్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీలపై పోలీసులు వ్యవహరించిన తీరు కూడా సరికాదు. ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాలతోనే ఇలా చేశారని భావిస్తున్నాం. ఇప్పటి కైనా ప్రభుత్వం తీరు మార్చుకుని సానుకూలంగా చర్చలు జరపాలి.

- సుజాత, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు

మా కష్టానికి ఫలితం ఇదా!?



అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా చిన్నారులకు పోషకాహారం అందిస్తున్నాం. గర్భిణులనూ ఆదుకుంటున్నాం. ఎంతోమంది తల్లులు మా కేంద్రాలలో పిల్లలను వదిలి వెళుతున్నారు. వారి ఆలనా పాలన కూడా చూస్తున్నాం. ఇంతగా కష్టపడుతున్నా మాకు ఇచ్చే వేతనం కేవలం రూ.10,500. ఇంత తక్కువ జీతంతో కుటుంబ పోషణ ఎలా!? తెలంగాణా తరహాలో వేతనాలు పెంచి జగన్ ఇచ్చిన **హామీలు అమలు చేయాలని కోరుతున్నాం.**

- వసంత, ఉలవపాడు

ఇలాంటి దమనకాండ సరికాదు



అంగన్‌వాడీ కేంద్రాలపై ప్రభుత్వం దమనకాండ కొనసాగిస్తోంది. కేంద్రాల తాళాలు పగలగొడుతున్నారు. ఇదేమని ప్రశ్నిస్తే తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. న్యాయమైన సమస్యలపై పోరాటం చేస్తుంటే ప్రభుత్వం ఇంత వరకు సానుకూల చర్చలు జరపలేదు. సమ్మెలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం.

- శ్రీదేవి, కొండాపురం

మా మొర వినండి.. కనండి !



నాడు ప్రతిపక్ష నేత హోదాలో జగన్మోహన్‌రెడ్డి అంగన్‌వాడీలకు ప్రభుత్వం ఇస్తున్న వేతనాలు ఏ మూలకు సరిపోవన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత తెలంగాణ రాష్ట్రం కంటే అధికంగా వేతనాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఆయన మాటలు నమ్మి 2019 సాధారణ ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపిస్తే ఇప్పుడు మా మొర వినడం లేదు. కనీసం స్పందించడం లేదు. ఇదేనా జగన్మోహన్‌రెడ్డి అంగన్‌వాడీల పట్ల చూపే ప్రేమ, అభిమానం. ఇప్పటికైనా న్యాయమైన మా సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాం.

- పి రాధ, అంగన్‌వాడీ యూనియన్ ప్రధాన కార్యదర్శి, ఆత్మకూరు



"ఎన్నికల ముందు అక్కా చెల్లెమ్మలకు ఇస్తున్న వేతనం సరిపోదన్నారు. తెలంగాణ కంటే ఎక్కువ జీతాలు ఇస్తామని ఆశ పెట్టారు. తీరా ఇప్పుడు ఇచ్చిన హామీలన్నీ సీఎం జగన్ విస్మరించారు. మూడు వారాలుగా సమ్మె చేస్తుంటే కనీస స్పందన లేదు. అక్కా చెల్లెమ్మలకు ఇచ్చే గౌరవం ఇదేనా!?. మా న్యాయమైన డిమాండ్లు సాధించే వరకు బిగిసిన పిడికిలిని వదలం"

- 'ఆంధ్రజ్యోతి'తో అంగన్వాడీ కార్యకర్తలు

డిమాండ్లు ఇవే!

- కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి.
- మినీ అంగన్‌వాడీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలి. మినీ అంగన్‌వాడీ వర్కర్లకు పదోన్నతి కల్పించాలి.
- రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు, ఆఖరి వేతనంలో 50 శాతం పెన్షన్ ఇవ్వాలి.
- హెల్పర్ల పదోన్నతుల్లో నిబంధనలు రూపొందించాలి. రాజకీయ జోక్యం అరికట్టాలి. సర్వీసులో మరణించిన అంగన్‌వాడీ కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలి. రూ.10 లక్షల బీమా అమలు చేయాలి.
- ప్రభుత్వ ఉద్యోగుల్లా పదవీవిరమణ వయసు 62 ఏళ్లకు పెంచాలి. వేతనంతో కూడా మెడికల్ లీవ్‌లు ఇవ్వాలి.
- వైఎస్సార్ సంపూర్ణ మెనూ చార్జీలు పెంచాలి. పెండింగ్‌లో ఉన్న సెంటర్ అద్దెలు, టీఏ బిల్లులు, ఇతర బకాయిలు చెల్లించాలి.
- ఎఫ్ఆర్ఎస్‌ను రద్దు చేసి నాణ్యమైన సరకులు అందించాలి. గ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలి.
- మూడు యాప్‌లు రద్దు చేసి ఒకే యాప్‌ను అమలు చేయాలి.



సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమిస్తాం



అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యం కొనసాగుతుంది. ప్రభుత్వ అదిరింపులు, బెదిరింపులకు భయపడం. కనీస వేతనం, వేసవి సెలవులు, మినీ అంగన్‌వాడీలను మేజర్ కేంద్రాలుగా మార్చడం, గ్రాట్యుటీ తదితర న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతున్న మాపై ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరిస్తోంది. సమ్మెలోరి వెళ్లి మూడు వారాలు దాటినా ప్రభుత్వ స్పందించక పోవటం దారుణం.

- కె రమణమ్మ, సెక్టార్ లీడర్, ఆత్మకూరు

అప్పుల పాలవుతున్నాం



అంగన్‌వాడీలంతా పేద కుటుంబాలకు చెందిన వారే. చాలీచాలని జీతాలతో కుటుంబాలను నెట్టుకొస్తు న్నాం. కూరగాయలు, వంట గ్యాస్ బిల్లులు సక్రమంగా ఇవ్వక పోవటంతో అప్పుల పాలవుతున్నాం. అహర్ని శలు శ్రమిస్తున్న మమ్మల్ని రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తోంది. ఇచ్చిన హామీలను నెరవేర్చమని కోరుతున్నా సీఎం జగన్ పట్టించుకోవడం లేదు.

- యేనరాతి సావిత్రి, కావలి



ఇంటి నుంచి తెచ్చుకున్న భోజనం చేస్తూ..

అంగన్‌వార్!

కలెక్టరేట్‌ను చుట్టిముట్టిన అంగన్‌వాడీలు
బారికేడ్లతో అడ్డుకున్న పోలీసులు
సాయంత్రం వరకు బైఠాయించి నిరసన
సమస్యల పరిష్కారానికి నేటి సాయంత్రం వరకు గడువు
లేకుంటే, సమ్మె మరింత ఉధృతం
తేల్చి చెప్పిన నేతలు, ప్రజాసంఘాలు

నెల్లూరు (వైద్యం), జనవరి 3 : డిమాండ్ల సాధనే లక్ష్యంగా అంగన్వాడీ కార్యకర్తలు నడుం బిగించారు. మూడు వారాలుగా తాము సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు స్పందించకపోవడంపై నారీలోకం భగ్గుమంది. బుధవారం జిల్లావ్యాప్తంగా ఉన్న అంగన్వాడీలు తరలివచ్చి కలెక్టరేట్ ముట్టడికి ప్రయత్నించారు. అయితే, కలెక్టరేట్ ప్రధాన ముఖద్వారం నుంచి 100 అడుగుల వరకు ముళ్ల కంచె, బారికేడ్లు ఏర్పాటు చేసి ఆందోళనకారు లను అడ్డుకున్నారు. దీంతో సాయంత్రం 4 గంటల వరకు అక్కడే బైఠాయించి, రాష్ట్ర ప్రభుత్వ తీరును ఎండగట్టారు. ముందుగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సీఐటీయూ ఆధ్వర్యంలో నగరంలోని ఏబీఎం కాంపౌండ్ నుంచి గాంధీబొమ్మ, అంబేడ్కర్ విగ్రహం మీదుగా కలెక్టరేట్ వద్దకు ప్రదర్శనగా చేరుకున్నారు. అనంతరం జరిగిన దర్నాలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి అజయ్‌కుమార్ ప్రభుత్వం విధానాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించకుంటే అన్ని రాజకీయ, ప్రజాసంఘాలతో కలిసి సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెహనాబేగం మాట్లాడుతూ ఈ నెల 4వ తేదీలోపు తమ డిమాండ్లపై సానుకూలంగా స్పందించాలని, లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్, మస్తాన్‌బీ, నగర కార్యదర్శి నాగేశ్వరరావు, క్రిష్ణయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షు డు మంగల పుల్లయ్య, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సుజాత తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ప్రధాన ముఖద్వారం వద్ద ముళ్ల కంచె వేస్తున్న పోలీసులు



ముగ్గురమ్మల వైభోగం

గ్రామోత్సవంలో భక్తుల నీరాజనం ● అల్లూరులో పండుగ వాతావరణం

అల్లూరు: అల్లూరులో ముగ్గురమ్మలు గంగమ్మ, కలుగోళమ్మ, పోలేరమ్మల గ్రామోత్సవం కనుల పండువగా సాగింది. గ్రామోత్సవం ముందు గంగపెట్టెను తీసుకొని యాదవులు వీరతాళ్లను వేశారు. గ్రామంలో ప్రతి ఇంటి ముందు భక్తులు అమ్మవార్లకు పూజలు చేశారు. గుమ్మడికాయలు, కొబ్బరికాయలతో అమ్మవార్లకు దిష్టి తీశారు. తప్పెట్లు, మంగళవాయిద్యాలు, తెనాలి బ్యాండ్, కోలాటాలు, డిజే సౌండ్స్, పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కాగా, మునుపెన్నడూ లేని విధంగా ఈ ఏడాది భక్తులు భారీగా తరలివచ్చారు. అమ్మవార్ల ఆలయాల ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి లోటు రాకుండా ఏర్పాట్లు చేశారు. పోలీసు యంత్రాంగం గట్టి బందోబస్తు నిర్వహించింది.

సమ్మెలోకి 'అత్యవసర'ం!

- విధులు బహిష్కరించిన తాగునీటి సిబ్బంది
- అదేబాటలో వీధిలైట్ల సిబ్బంది, ఇంజనీరింగ్ వర్కు ఇన్‌స్పెక్టర్లు
- ఫిట్టర్‌కూలీలు, వాల్‌ఆపరేటర్లూ ఆందోళన బాట
- ఉధృతమవుతున్న 'మున్సిపల్' సమ్మె

నెల్లూరు (సిటీ), జనవరి 3 : వైసీపీ ప్రభుత్వంపై ఉద్యమ జెండా ఎగరవేసిన మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది సమ్మెను మరింత ఉధృతం చేస్తున్నారు. 9 రోజులుగా విధులను బహిష్కరించిన పారిశుధ్య కార్మికులకు సంఘీభావంగా తాము సైతమంటూ బుధవారం అత్యవసర సేవల విభాగాలకు చెందిన సిబ్బందీ ఆందోళనబాట పట్టారు. ఇంజనీరింగ్ విభాగంలోని వర్కు ఇన్‌స్పెక్టర్లు, ఎలక్ట్రికల్ సిబ్బంది, పంపు ఆపరేటర్లు, పీడబ్ల్యూఎస్ కార్మికులు, వాల్ ఆపరేటర్లు, ఫిట్టర్ కూలీలు విధులు బహిష్కరించి ఆందోళన బాటవైపు అడుగులు వేశారు. వేకువజామునే విధులకు దూరమైన వీరంతా పారిశుధ్య కార్మికులతో కలిసి నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దీంతో నెల్లూరు నగరవాసులకు అత్యవసర సేవలు ఆందోళనకరంగా మారాయి.

● **నగరంలో భారీ ర్యాలీ**

తమ డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మెలోనే కొనసాగుతామంటూ స్పష్టం చేస్తూ మున్సిపల్ కార్మికులు నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ముత్తుకూరు కూడలి నుంచి మినీబైపాస్ మీదుగా జ్యోతిరావుపూలే విగ్రమం వరకు ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వాన్ని నడిపే కార్మికులు, సిబ్బందికి అన్నింటా అండగా నిలవాల్సిన సీఎం జగన్ మొండిగా వ్యవహరిస్తున్నారని దుయ్యపట్టారు. తామేమీ అసాధ్యమైన కోర్కెలు కోరడం లేదని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్ ఇచ్చిన హామీలను మాత్రమే నెరవేర్చమని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ ఆందోళనలో నాయకులు మోహన్‌రావు, కత్తి శ్రీనివాసులు, అల్లాడి గోపాల్, పెంచలనరసయ్య, కిన్నెర కుమార్, ఆర్ శ్రీనివాసులు, సతీష్‌లు పాల్గొన్నారు. కావలి, ఆత్మకూరు, కందుకూరు మున్సిపాలిటీల్లోనూ పారిశుధ్య కార్మికులు ఆందోళన చేశారు.



నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులు



వేధింపులు సరికాదు

- గడ్డితింటూ ఎస్ఎస్ఏ ఉద్యోగుల నిరసన

నెల్లూరు (విద్య), జనవరి 3 : చట్ట ప్రకారం సమ్మె నోటీసు ఇచ్చి ఆందోళన చేస్తున్న తమను ప్రభుత్వం వేధింపులకు గురిచేయడం సరికాదని సమగ్రశిక్ష కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ నేతలు ఆరోపించారు. బుధవారం కలెక్టరేట్ ఎదుట గడ్డితింటూ ఉద్యోగులు వినూత్న నిరసన చేపట్టారు. నాయకులు మాట్లాడుతూ న్యాయమైన తమ కోర్కెలు తీర్చాలని కొన్ని రోజులుగా సమ్మె చేస్తున్నా పట్టించుకోని యంత్రాంగం తాజాగా అధికారులతో బెదిరించే ప్రయత్నాలు ప్రారంభించడం బాధాకరమన్నారు. తమ సమస్యలను పరిష్కరించే వరకు సమ్మెను విరమించేది లేదన్నారు. శుక్రవారం విజయ వాడలోని ఎస్‌పీడీ కార్యాలయాన్ని ముట్టడిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు విష్ణు వర్ధన్‌రావు, సుబ్రహ్మణ్యం, నాగేశ్వరరావు, హేమంతు పాల్గొన్నారు.



స్ట్రాంగ్ రూంలు, కౌంటింగ్ హాళ్లలో వసతులు సక్రమంగా ఉండాలి

- కలెక్టర్ హరినారాయణన్

నెల్లూరు(హరనాథపురం), జనవరి 3 : రాబోయే ఎన్నికలకు సంబంధించి కౌంటింగ్ కేంద్రంగా ఎంపిక చేసిన కళాశాలలో స్ట్రాంగ్ రూంలు, కౌంటింగ్ హాళ్లలో వసతులు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హరినారాయణన్ నెల్లూరు ఆర్డీవో మలోలను ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎస్పీ, జేసీ, ఇతర అధికారులతో కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో బుధవారం చర్చించారు. కౌంటింగ్ కేంద్రంలో విద్యుత్, బారికేడింగ్, సీసీ కెమెరాల ఏర్పాటు తదితరాలపై సూచనలు చేశారు. ఈ చర్చలో ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, డీఆర్వో లవన్న, డీఎస్పీలు వీరాంజనేయరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, వెంకట రమణ, కోటారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎక్కడి వారక్కడే!


- అధికార పార్టీలో సస్పెన్స్‌కు తెర
- సిటింగ్‌లకే టికెట్లు, జగన్‌తో వీపీఆర్ భేటీ
- నెల్లూరు ఎంపీ స్థానంలో బరిలోకి సిద్ధం

అసెంబ్లీ టికెట్ల విషయమై అధికర పార్టీలో నెలకొన్న సస్పెన్స్‌కు తెరపడింది. ప్రస్తుతం పార్టీలో ఉన్న సిటింగ్ ఎమ్మెల్యేలకు, నియోజకవర్గ సమన్వయకర్తలకు యథాతథంగా ఇవ్వనున్నట్లు వైసీపీ అధినేత జగన్ మోహన్‌రెడ్డి స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. కొన్ని అసెంబ్లీ టికెట్ల విషయమై అసంతృప్తిగా ఉన్న రాజ్యసభ సభ్యుడు, ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి (వీపీఆర్) అలకవీడి పార్లమెంట్ స్థానం నుంచి పోటీకి సిద్ధమయ్యారు.

నెల్లూరు, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : వచ్చే ఎన్నికల్లో కొంతమంది సిటింగ్‌లకు టికెట్లు దక్కవని, కొంతమంది ఎమ్మెల్యేలను మరోచోటుకు బదిలీ చేసే అవకాశం ఉందని వైసీపీ వర్గాల్లో పెద్ద ఎత్తున ప్రచారం నడిచింది. పార్టీలో అంతర్గతంగా చోటు చేసుకున్న అంతఃకలహాలు, తాజా సంఘటనల నేపథ్యంలో ముదిరిన విభేదాలపై ప్రచారానికి బలం చేకూర్చాయి. సర్వేలు, స్థానిక నాయకుల తిరుగుబాట్ల క్రమంలో నెల్లూరు నగరం, కావలి ఎమ్మెల్యేలను మరో నియోజకవర్గాలకు పంపుతారని, ఉదయగిరి ఇన్‌చార్జి మారే అవకాశం ఉందని బలంగా ప్రచారం జరిగింది. అయితే ఈ ముగ్గురే కాకుండా జిల్లా పరిధిలో అభ్యర్థులను ఎవరిని మార్చడం లేదని జగన్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు వీపీఆర్‌కు, ఇతర ముఖ్య నాయకులకు సమాచారం అందజేశారు. నెల్లూరు పార్లమెంట్ స్థానంలో గెలవాలంటే కొన్ని అసెంబ్లీలకు అభ్యర్థులను మార్చాలని వీపీఆర్ అధిష్ఠానానికి ప్రతిపాదన పంపారు. ఒకవేళ అభ్యర్థులను మార్చని పక్షంలో తాను బరిలో నుంచి తప్పుకుంటానని అగ్రనాయకుల ద్వారా జగన్‌కు సందేశాలు పంపినట్లుప్రచారం జరిగింది. ఈ క్రమంలో మంగళవారం సీఎం జగన్ వీపీఆర్‌ను పిలిపించుకొని మాట్లాడారు. అభ్యర్థులను మార్చడం సాధ్యం కాదని, గెలుపు విషయంలో అనుమానపడాల్సిన పనిలేదంటూ పోటీకి ఒప్పించారు. జగన్‌తో భేటీ తరువాత బుధవారం నుంచి తిరిగి వీపీఆర్ ప్రచారంలో నిమగ్నమయ్యారు. దీంతో జిల్లా పరిధిలోని ఎమ్మెల్యేలు అనిల్‌కుమార్ యాదవ్ (నెల్లూరు నగరం), ప్రతాప్ కుమార్‌రెడ్డి (కావలి), ప్రసన్న కుమార్ రెడ్డి (కోవూరు), కాకాణి గోవర్ధన్‌రెడ్డి (సర్వేపల్లి), మేకపాటి విక్రమ్‌రెడ్డి (ఆత్మకూరు)లతోపాటు నెల్లూరు రూరల్, ఉదయగిరి సమన్వయ కర్తలు ఆదాల ప్రభాకరరెడ్డి, మేకపాటి రాజగోపాల్‌రెడ్డిలు వైసీపీ అభ్యర్థులుగా బరిలో దిగనున్నారు.



నెల్లూరు : వీపీఆర్‌ను కలిసిన సూళ్లూరుపేట ఎమ్మెల్యే సంజీవయ్య



అంతా సర్దేశారు!

టీజీపీలో విచారణలన్నీ ఏమయ్యాయో!?
మళ్లీ కార్యాలయాల్లోకి దళారుల రంగ ప్రవేశం

నెల్లూరు, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : ఒకటి కాదు.. రెండు కాదు.. 'ముంపు' మాటున అడుగడుగునా కుంభకోణాలకు తెరలేపారు. రూ.వందల కోట్ల ప్రజాధనాన్ని ముంపు బాధితుల పేరిట దోచుకున్నారు.. ఇళ్ల మొదలు భూమి వరకు, ఉద్యోగాలు నుంచి చెట్ల వరకు అనేక రకాలుగా పరిహారాలు పొందారు. అసలు కన్నా అధికంగా చెల్లించింది ఒక్కటైతే కొందరు దళారుల అవతారమెత్తి ప్రభుత్వ సొమ్మును అప్పనంగా జేబుల్లో వేసుకోగా వారికి అధికార యంత్రాంగం సహకరించింది. ఎప్పుడో 30 ఏళ్ల క్రితం కండలేరు ముంపు కింద పరిహారాల చెల్లింపులు పూర్తి కాగా మళ్లీ గడిచిన దశాబ్ద కాలం నుంచి కొందరు లాయర్లు బ్రోకర్ల అవతారమెత్తి అక్రమ మార్గంలో ప్రజల సొత్తు దోచుకుంటున్నారు. ఈ అక్రమ బాగోతాలు శ్రుతి మించడంతో ఇటీవల ఉన్నతాధికారులు వీటిపై దృష్టిసారించారు. అక్రమాలపై విచారణ జరిపించాలని పూర్వపు కలెక్టర్ చక్రధర్‌బాబు జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్‌కు, తెలుగు గంగ స్పెషల్ కలెక్టర్‌లకు బాధ్యతలను అప్పగించారు. అలానే తెలుగుగంగ భూసేకరణ విభాగం మూలంగా ప్రజాధనం దుర్వినియోగమవుతోందని, ఈ యూనిట్లను మూసివేసి రెగ్యులర్ భూసేకరణ విభాగంలో వాటిని కలిపేయాలని కూడా ప్రభుత్వానికి ప్రతిపాదించారు. ఇక జేసీ కొన్నింటిపై విచారణ మొదలుపెట్టారు. పెరంకొండ విచారణ పూర్తి చేసి ఇటీవల కలెక్టర్ హరినారాయణన్‌కు నివేదిక కూడా అందించారు. ఆ సమయంలో పలువురు దళారులు, అధికారులు, ఉద్యోగుల పాత్ర తేలడంతో వారిపై కేసు నమోదు చేస్తారని ప్రచారం జరిగింది. దీంతో బ్రోకర్లు తెలుగుగంగ కార్యాలయాల వైపు కన్నెత్తి చూడటం మానేశారు. ఆ తర్వాత టీజీపీ స్పెషల్ కలెక్టర్ బాధ్యతల నుంచి జేసీ తప్పుకున్నారు. కొన్ని నెలల పాటు ముంపు వ్యవహారాల జోలికి రాని దళారులు, ఇప్పుడు మళ్లీ తెలుగుగంగ కార్యాలయాల చుట్టూ తిరుగుతుండటం గమనార్హం.

● పెరంకొండ నివేదిక ఏమైందో..?

కలువాయి మండలం పెరంకొండ గ్రామాన్ని ముంపు కింద పరిగణించి పరిహారం చెల్లించినట్లు ఫిర్యాదులు అందాయి. ఇప్పటికీ ఆ గ్రామం ఖాళీ చేయలేదు. తెలుగంగ ఇంజనీర్లు, భూసేకరణ అధికారులు దళారులతో కుమ్మక్కై భారీగా పరిహారం చెల్లించారు. లేని ఇళ్లకు కూడా పరిహారం చెల్లించడం గమనార్హం. దీనిపై జేసీ విచారణ జరపగా అవినీతి వ్యవహారాలు వెలుగుచూశాయి. సుమారు రూ.33 కోట్ల అవినీతి జరిగినట్లు జేసీ తన నివేదికలో పేర్కొన్నట్లు సమాచారం. ఈ కుంభకోణానికి ఒక లాయర్ సూత్రధారిగా నిర్ధారించుకొని, నిర్వాసితుల ఖాతాల్లో జమైన రూ.కోట్ల డబ్బులు సదరు లాయర్ కుటుంబ సభ్యుల ఖాతాల్లోకి మళ్లినట్లు గుర్తించారు. ఈ వ్యవహారంలో ఇద్దరు ఐఏఎస్ అధికారులు, మరో ఇద్దరు డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారులు, మరికొంత మంది రెవెన్యూ సిబ్బంది పాత్రను గుర్తించినట్లు తెలిసింది. ఈ నివేదికను ఇప్పటివరకు బయటపెట్టకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది.

ఫైళ్ల మాయంపై మౌనం

రకరకాల పరిహారాల కోసం దళారులు కోర్టును ఆశ్రయించేందుకు అవసరమైన రికార్డులన్నీ తెలుగుగంగ కార్యాలయాల నుంచి సంపాదించారు. చాలా ఫైళ్లు ఈ కార్యాలయాల్లో లేవు గానీ కొందరు బ్రోకర్లు వద్ద ఉన్నట్లు చెప్పుకుంటున్నారు. ఇలా దళారుల వద్ద రికార్డులు ఉండడం, అధికారుల వద్ద లేకపోవడంతోనే పరిహారం చెల్లించాల్సి వస్తోందని చెబుతున్నారు. ఈ ఫైళ్లను మాయం చేసిన అధికారులు, ఉద్యోగులను ఉన్నతాధికారులు గుర్తించారు. ఇదే సమయంలో మెట్ట భూమికి మాగాణిగా పరిహారం చెల్లించారు. ఒక వ్యక్తికి ఇవ్వాల్సిన అవార్డును ఆ కుటుంబంలోని వేర్వేరు వ్యక్తులకు విడివిడిగా ఇచ్చారు. ఈ అవార్డులను ఆధారం చేసుకొని ఉద్యోగాలు సంపాదించారు. ఈ వ్యవహారాన్ని కూడా గుర్తించారు. అయినా ఏ ఒక్కరిపైనా చర్యలు తీసుకోలేదు. దీంతో అంతా సర్దుకున్నారా.. అన్న చర్చ రెవెన్యూ వర్గాల్లో విస్తృతంగా నడుస్తోంది.

● దానిమ్మ చెట్ల కథ కంచికేనా!

కండలేరు ముంపు గ్రామాల్లో దానిమ్మ చెట్ల పేరుతో భారీ కుంభకోణం జరిగింది. అసలు జిల్లా నేల స్వభావం దానిమ్మ చెట్లకు అనుకూలం కాదని శాస్త్రవేత్తలు చెబుతుంటే ఆ గ్రామాల్లో మాత్రం దానిమ్మ తోటలు ఉన్నట్లు చూపించి రూ.వందల కోట్ల పరిహారం నొక్కేశారు. ఇంకా తీసుకుంటూనే ఉన్నారు. ఇటీవల రెండు గ్రామాల ప్రజలు కోర్టుకెళ్లగా రూ.98 కోట్ల వరకు చెల్లించాల్సి ఉంటుందని అధికారులే చెబుతున్నారు. దీంతో అసలు కండలేరు పరిసర ప్రాంతాల్లో దానిమ్మ చెట్లు సాగు జరిగిందా? జరిగేందుకు అనుకూలమా..? తేల్చేందుకు కడపలోని వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ అధికారులకు జిల్లా అధికారులు లేఖ రాశారు. కానీ ఇప్పటి వరకు ఆ వర్సిటీ అధికారులు నిర్ధారణకు రాకపోవడం గమనార్హం.

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో
బాయిలర్ లైవ్	112
లేయర్ లైవ్	90
స్కిన్ చికెన్	204
స్కిన్‌లెస్	224
లేయర్	153

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)

ఒక గ్రాము ధర	రూ. 6012
వెండి కిలో ధర	రూ. 74,900
వెండి ఒక గ్రాము	రూ. 76.90

మద్యం తరలిస్తుండగా పట్టివేత

ముత్తుకూరు, జనవరి 3 : స్థానిక క్రాస్‌రోడ్డు వద్ద నాగరాజు అనే వ్యక్తి మద్యం సీసాలు తీసుకువెళ్తుండగా బుధవారం స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ బ్యూరో సీఐ బాలకృష్ణ ఆధ్వర్యంలో పట్టుకున్నారు. అతని వద్ద నుంచి 11 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మొగల్ బాబు, హెడ్ కాని స్టేబుళ్లు బాబు, సతీష్, కానిస్టేబుల్ రామకృష్ణ పాల్గొన్నారు.

● **మనుబోలు :** చెర్లోపల్లిలో బెల్టుషాపు నిర్వహిస్తున్నట్లు సమాచారం రావడంతో ఎస్ఐ అజయ్ కుమార్ తన సిబ్బందితో కలిసి మంగళవారం రాత్రి దాడులు నిర్వహించారు. దాడులలో 12 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని, దుకాణం నిర్వాహకుడు కుడుముల రఘురామయ్యను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

10న అన్ని డివిజన్లలో రక్తదాన శిబిరాలు

● బ్లడ్‌బ్యాంకుల ప్రతినిధులతో డీఎంహెచ్‌వో పెంచలయ్య



బ్లడ్‌బ్యాంక్ నిర్వాహకులతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో

నెల్లూరు(వైద్యం), జనవరి 3 : జిల్లాలోని అన్ని డివిజన్ కేంద్రాల్లో ఈ నెల 10వ తేదీన రక్తదాన శిబిరాలు నిర్వహించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ పెంచలయ్య సూచించారు. ఆ రోజు నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో మెగా రక్తదాన శిబిరం జరుగుతుందని తెలిపారు. బుధవారం ఆయన చాంబర్‌లో బ్లడ్‌బ్యాంక్ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 19వ తేదీన విజయవాడలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ జరుగుతుందన్నారు. ఈ క్రమంలో 8వ తేదీ నుంచి 19వ తేదీ వరకు రాష్ట్రంలో అనేక ప్రజోపయోగ కార్యక్రమాలు జరుగుతా యని చెప్పారు. ఈ నేపథ్యంలో జిల్లాలోనూ రక్తదాన శిబిరాలు నిర్వహించాలని, రక్తదా నం ద్వారా ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులను కాపాడాలని పిలుపునిచ్చారు. రక్తదా తల్లో చైతన్యం తీసుకువచ్చి అందరూ ముందుకు వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవా లని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఖాదర్‌వలీ, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ బ్రిజిత, డీపీఎంవో డాక్టర్ రమేష్, స్కూల్‌హెల్త్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధీర్, డెమో శ్రీని వాసరావు, రెడ్‌క్రాస్, నారాయణ, అపోలో, సేవా, జీజీహెచ్ బ్లడ్‌బ్యాంక్ నిర్వాహకులు పాల్గొన్నారు.

హోరాహోరీగా పోలీసు స్పోర్ట్స్ మీట్

● నేటితో ముగింపు



కబడ్డీ పోటీలో తలపడుతున్న పోలీసులు

నెల్లూరు (క్రైం), జనవరి 3: నెల్లూరులోని పోలీస్ పరేడ్ మైదానంలో జరుగుతున్న పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ బుధవారం రెండవ రోజు కోలాహలంగా సాగింది. నువ్వా - నేనా అన్నట్లుగా పోలీసు అధికారులు, సిబ్బంది క్రీడల్లో పాల్గొని ప్రతిభ కనబరిచారు. బుధవారం 100 మీటర్స్ రన్ ఉమెన్ ఫైనల్స్, టగ్‌ఆఫ్‌వార్, క్రికెట్, కబడ్డీ తదితర క్రీడలు జరిగాయి. ఎస్పీ డాక్టర్ కే తిరుమలేశ్వరరెడ్డి ఈ పోటీలను పరిశీలించారు. పోలీసులు ఎంతో ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొంటున్నారని తెలిపారు. గురువారంతో స్పోర్ట్స్ మీట్ ముగుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీలు, డీఎస్పీలు, ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర కారాగారంలో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

నెల్లూరు(క్రైం), జనవరి 3: నెల్లూరులోని కేంద్ర కారాగారంలో ఖాళీగా ఉన్న పలు ఉద్యోగాలను అవుట్ సోర్సింగ్ విధానంలో భర్తీ చేసేందుకు అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కేంద్ర కారాగారం పర్యవేక్షక అధికారి కే రాజేశ్వరరావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఫార్మసిస్ట్ పోస్టు ఒకటి ఉందని బీసీ-ఏ మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చని, ఎంపికైన వారికి రూ.21.50 వేలు వేతనం లభిస్తుందన్నారు. ల్యాబ్‌టెక్నీషియన్ పోస్టుకు ఎస్‌సి మహిళలు దరఖాస్తు చేసుకోవాలని, ఎంపికైన వారు రూ.21.50 వేల వేతనం పొందుతారన్నారు. టైలరింగ్ ఇన్‌స్ట్రక్టర్ గ్రేడ్-2, వైర్‌మెన్ పోస్టులకు అర్హత కలిగిన ఎవరైనా దరఖాస్తు చేసుకోవ చ్చని, ఎంపికైన వారికి రూ.18.50వేలు వేతనం ఇస్తారన్నారు. బార్బర్ పోస్టుకు ఓసీ వారు దరఖాస్తు చేసుకోవాలని, ఎంపికైన వారికి రూ.15వేల వేతనం లభిస్తుందని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు htt://spsnellore.ap. gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. జత పరిచిన ధ్రువీకరణలతో దరఖాస్తును ఈ నెల 17వ తేదీ సాయంత్రం వరకు కేంద్ర కారాగారంలో స్వీకరిస్తారని తెలిపారు.

చంద్రబాబు పర్యటనపై నేడు సమీక్ష

రాపూరు(డక్కిలి), జనవరి 3: ఈ నెల 9వ తేదీన వెంకటగిరిలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు విజయవంతం కోసం మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో కలువాయి, సైదాపురం, రాపూరు మండలాల నాయకులతో గురువారం రాపూరులో సమీక్ష నిర్వహిస్తున్నట్లు టీడీపీ మండల అధ్యక్షుడు జోరేపల్లి వెంకటేశ్వర్లు రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని టీడీపీ ముఖ్య నేతలతో పాటు ప్రముఖ పారిశ్రామిక వేత్త కోండేపాటి గంగాప్రసాద్ హాజరుకానునట్లు తెలిపారు.

జై భారత్ పార్టీ జిల్లా కో ఆర్డినేటర్‌గా సాగర్



లక్ష్మీనారాయణతో సాగర్

నెల్లూరు(హరనాథపురం), జనవరి 3 : సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ స్థాపించిన జై భారత్ (జాతీయ) పార్టీ నెల్లూరు జిల్లా కోఆర్డినేటర్‌గా గాజుల సాగర్ నియమితులయ్యారు. లక్ష్మీనారాయణకు సాగర్ ముఖ్య అనుచరుడు. దీంతో ఆయనను జిల్లా కోఆర్డినేటర్‌గా నియమిస్తూ పత్రం పంపారు. జిల్లాలో పార్టీ అభివృద్ధికి కృషిచేస్తానని ఈ సందర్భంగా సాగర్ తెలిపారు.

షెడ్యూల్ ప్రకారం పెన్షన్ : కలెక్టర్



రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హరినారాయణన్

నెల్లూరు(హరనాథపురం), జనవరి 3 : వైఎస్ఆర్ పెన్షన్ కానుకను లబ్ధిదారులందరికీ నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం అందచేస్తారని కలెక్టర్ హరినారాయణన్ తెలిపారు. బుధవారం ముఖ్యమంత్రి పెన్షన్ కానుకను కాకినాడ నుంచి ప్రారంభించగా కలెక్టరేట్ ప్రాంగణంలోని తిక్కన భవన్ నుంచి కలెక్టర్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో కొత్తగా మంజూరైన పింఛన్లతో కలుపుకుని మొత్తం 3.19 లక్షల మందికి ప్రతినెలా రూ. 95.98 కోట్లు పెన్షన్‌గా అందచేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ కేవీ సాంబశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛమైన ఓటర్ల జాబితాకు చర్యలు

స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ చెప్పారు. బుధవారం ఆయన చాంబర్‌లో ఓటరు జాబితా పునశ్చరణపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. గతనెల 9వ తేదీ వరకు స్వీకరించిన అభ్యంతరాలను ఈ నెల 12వ తేదీ నాటికి పారదర్శకంగా పరిశీలన చేసి స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో బూత్ లెవల్ ఏజెంట్లను పూర్తి స్థాయిలో నియమించుకోవాలని పార్టీల ప్రతనిధులకు సూచించారు. ఈవీఎంలపై అవగాహన కార్యక్రమాలను నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం నిర్వహి స్తామన్నారు. ఈ సమావేశంలో డీఆర్వో లవన్న, టీడీపీ నుంచి భువనేశ్వరీప్రసాద్, బీఎస్పీ నుంచి శ్రీరాం, వైసీపీ నుంచి మురళీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు బకాయిలన్నీ చెల్లించాలి

● యూటీఎఫ్ నేతల డిమాండ్



మాట్లాడుతున్న విఠపు బాలసుబ్రహ్మణ్యం

నెల్లూరు (విద్య), జనవరి 3 : ఉపాధ్యాయులకు సంబంధించిన బకాయిలన్నీ వెంటనే చెల్లించాలని యూటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట యూటీఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ విఠపు బాల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యా రంగాన్ని ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని, రాష్ట్రంలో ఇప్పటి వరకు 1200 కు పైగా పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారాయన్నారు. ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉన్నా. ఒక్క డీఎస్సీ ప్రకటన కూడా విడుదల చేయలేదని విమర్శించారు. ఉపాధ్యాయులకు ప్రతి నెలా జీతాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తూ వేధించడం సరికాదన్నారు. యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ నవకోటేశ్వరరావు మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కారని ధ్వజమెత్తారు. రానున్న ఎన్ని కల్లో తగని రీతిలో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ కార్యదర్శి పీ బాబురెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు బీ శ్రీదేవి, జిల్లా గౌరవాధ్యక్షుడు కే వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు అచ్చయ్య, ప్రధాన కార్యద ర్శి చలపతిశర్మ, తదితరులు, జేవీవీ నేతలు, వ్యవసాయ కార్మిక సంఘం నేతలు పాల్గొన్నారు.

డిగ్రీ పరీక్షల్లో ఏడుగురి డిబార్

వెంకటాచలం, జనవరి 3 : విక్రమ సింహపురి యూనివర్సిటీ పరిధిలోని అనుబంధ డిగ్రీ కళాశాలలో బుధవారం జరిగిన డిగ్రీ సెమిస్టర్ పరీక్షలలో ఏడుగురు విద్యార్థులు డిబార్ అయినట్లు వర్సిటీ పరీక్షల నిర్వాహణాధికారి డాక్టర్ ఆర్ ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం జరిగిన డిగ్రీ మొదటి సెమిస్టర్ పరీక్షలలో 107 మంది, మధ్యాహ్నం జరిగిన మూడవ సెమిస్టర్ పరీక్షలలో 770 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. ఉదయం జరిగిన పరీక్షలలో నాయుడుపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇద్దరు, నెల్లూరులోని వీఆర్ డిగ్రీ కళాశాలలో ఒకరు, వీఆర్ ఐఏఎస్ డిగ్రీ కళాశాలలో ఒకరు, జెనెక్స్ డిగ్రీ కళాశాలలో ఒకరు, మధ్యాహ్నం జరిగిన పరీక్షలలో నెల్లూరులోని వీఆర్ ఐఏఎస్ డిగ్రీ కళాశాలలో ఇద్దరు మొత్తం ఏడుగురు విద్యార్థులు డిబార్ అయినట్లు పేర్కొన్నారు.

6న హాకీ జిల్లా జట్ల ఎంపిక

నెల్లూరు (విద్య), జనవరి 3 : ఈనెల 6వతేదీన నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో జిల్లా జూనియర్ బాలుర హాకీ జట్ల ఎంపిక నిర్వహిస్తున్నట్లు హాకీ ఎస్‌పీఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా అసోసియేషన్ కార్యదర్శి వీ ప్రణయ్ సంతోష్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపికలకు హాజరయ్యే బాలురు 2005 జనవరి 1 తర్వాత జన్మించి ఉండాలన్నారు. ఎంపికైన జట్టు తిరుపతిలో ఈనెల 9 నుంచి 12వతేదీ వరకు జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తుందని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన వారు వయసు ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, పాస్‌పోర్టు సైజు ఫొటోలతో హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ 9440466180 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణ వారోత్సవాలు

నెల్లూరు (విద్య), జనవరి 3 : విజయవాడ స్వరాజ్ మైదానంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 125 అడుగుల విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సందర్భంగా ఈనెల 9 నుంచి అన్ని జిల్లాల్లో వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు డీఈవో గంగాభవాని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దీనిలో భాగంగా జిల్లాలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు డ్రాయింగ్, డిబేట్, వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 8న మండల స్థాయిలో, 11న జిల్లా స్థాయిలో నిర్వహించాలని అధికారులకు సూచించారు. 11న నెల్లూరులోని డీకేడబ్ల్యూ కళాశాలలో పోటీలు జరుగుతాయన్నారు. తొలి మూడు స్థానాల్లో నిలిచిన విద్యా ర్థులకు లక్ష రూపాయలు, రూ.75 వేలు, రూ.50వేలు వంతున నగదు బహుమతులు అందచేస్తామన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు 11వతేదీన పరీక్షకు గంట ముందు పోటీలు నిర్వహించే ప్రాంతంలో ఆధార్‌కార్డుతో పేరు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.

బుల్లెట్ ఢీకొని దివ్యాంగుడి మృతి

నెల్లూరు(క్రైం), జనవరి 3: ఓ దివ్యాంగుడిని వేగంగా వెళుతున్న బుల్లెట్ ఢీకొనడంతో అతను తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసుల సమాచారం మేరకు.. రమణయ్య(70) అనే దివ్యాంగుడు బుజబుజనెల్లూరు పరిసర ప్రాంతాల్లో చిత్తుకాగితాలు ఏరుకుంటూ దుకాణాల వద్ద నిద్రిస్తూ జీవనం సాగించే వాడు. బుధవారం బుజబుజనెల్లూరు ఆంజనేయస్వామి ఆలయం వద్ద నుంచి నెల్లూరు వైపు వెళ్లే జాతీయ రహదారి దాటుతుండగా గూడూరు వైపు నుంచి వేగంగా వస్తున్న బుల్లెట్ బైక్ అయన్ను ఢీ కొని వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో రమణయ్య కుడిచేతికి, కణత, ఛాతీ వద్ద తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు 108 అంబులెన్స్‌లో జీజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కొద్దిసేపటికే మృతి చెందాడు. వైద్యశాల సిబ్బంది సౌత్ ట్రాఫిక్ పోలీసులకు సమాచారం అందించడంతో ఇన్‌స్పెక్టర్ కే వేమారెడ్డి వైద్యశాలకు చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మార్చురీకి తరలించి కేసు నమోదు చేశారు. మృతుని వివరాలు తెలిసిన వారు సౌత్ ట్రాఫిక్ పోలీసులను సంప్రదించాలని కోరారు.

మద్యం మత్తులో కారుతో హల్‌చల్

● మోటారు సైకిల్‌ను ఢీకొట్టిన వైనం ● ఒకరికి తీవ్రగాయాలు

కావలి రూరల్, జనవరి3: మద్యం మత్తులో కారు నడుపుతూ ముందు వెళ్తున్న మోటారు సైకిల్‌ను ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన బుధవారం కావలిలో చోటు చేసుకుంది. రెండవ పట్టణ పోలీసుల కథనం మేరకు, కావలి పట్టణంలోని మద్దూరుపాడుకు చెందిన శంకర్ మద్యం మత్తులో కారులో ముసునూరు వైపు వెళ్తూ ముందు వెళ్తున్న మోటారు సైకిల్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో బుడంగుంట కాలనీకి చెందిన ప్రేమాల నాగేంద్రరావు తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో అతన్ని పక్కనే ఉన్న పీఎస్ఆర్ ట్రస్ట్ వైద్యశాలకు తరలించారు. మద్యం మత్తులో కారు నడపటాన్ని ప్రశ్నించిన వారిపై శంకర్ దాడికి యత్నించటంతో పాటు అక్కడకు వచ్చిన పోలీసుల పై కూడా తిరగబడ్డాడు. దీంతో ఆయన్ను స్టేషన్‌కు తరలించి రెండో పట్టణ ఎస్ఐ గోపిచంద్ కేసు నమోదు చేశారు.

కావలి

కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి

ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి



కావలి : సావిత్రి బాయి పూలేకి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



ఆత్మకూరు: సావిత్రి బాయి పూలేకి నివాళులర్పిస్తున్న మున్సిపల్ కమిషనర్, ఉపాధ్యాయులు

కావలిటౌన్, జనవరి 3 : మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో బుధవారం మండల విద్యావనరుల కేంద్రంలో మహిళా దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ ఉపాధ్యాయినులను సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈవోలు గోవిందయ్య, వెంకటసుబ్బయ్యలు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు బుధవారం వెంగళరావునగర్‌లోని పొట్టిశ్రీరాములు మున్సిపల్ హైస్కూల్‌లో జరిగాయి. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయుడు హయ్యాల్‌హ య్యామ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయిని శర్వాణి తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

కావలి : సావిత్రిబాయి పూలే జయంతిని బుధవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. టీడీపీ కార్యాలయంలో ఇన్‌చార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కర్యాక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

చిట్రగుంట : సావిత్రిబాయి పూలే ఆదర్శమూర్తి అని ఎంఈవో జయమ్మ, ప్రిన్సిపాల్ పద్మజ అన్నారు. బోగోలు మండలం గురుకుల పాఠశాల్లో బుధవారం రామిశెట్టివెంకట సుబ్బారావు ట్రస్ట్ కన్వీనర్ మెతుకు రాజేశ్వరి ఆధ్వర్యంలో పూలే జయింతి వేడుకలు జరిగాయి. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, ఎంఈవోలతోపాటు మండలంలోని 30 మంది ఉపాధ్యాయిలను సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవో-1 నరసింహరావు, ప్రసాద్‌రావు, రవి, కృష్ణప్రసాద్,కిషోర్, రాధయ్య తదితరులు పాల్గొన్నారు.

కొండాపురం: సావిత్రీబాయి పూలే జయంతిని మండల విద్యావనరుల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎంఈవో- 2 ఆనందరావు తదితరులు పూలే దంపతుల చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేజీబీవీ ప్రిన్సిపాల్ జయంతిని ఘనంగా సన్మానించారు.

లింగసముద్రం: సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా బుధవారం పాఠశాల ఆవరణలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో పెంట్రాల ప్రాథమికోన్నత పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు కె మోహన్‌రావు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆత్మకూరు: పట్టణంలోని ప్రభుత్వ బాలికోన్నత, ఏసీఎస్ఆర్ కాలనీలలోని ప్రాథమిక పాఠశాలల్లో సావిత్రిభాయ్ పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బి నాగేశ్వరరావు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సంగం: మండలంలోని ఉడ్‌హౌస్‌పేట ప్రాథమిక పాఠశాలలో సాయిత్రి బాయి పూలే జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఇద్దరు ఉపాధ్యాయినులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు జానకిరామ్, మల్లయ్య, ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్ పేట : కావలి ఎడవల్లి గ్రామంలోని జడ్పీ హైస్కూల్‌లో బుధవారం సావిత్రిబాయ్ పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఉపాధ్యాయినులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటేశ్వరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ



అల్లూరు : ఎరువుల దుకాణంలో రికార్డులు పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి లలిత

అల్లూరు, జనవరి 3 : మండలంలోని పలు ఎరువుల దుకాణాలను బుధవారం వ్యవసాయాధికారి లలిత ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు అవసరమైన యూరియాతోపాటు అన్ని రకాల ఎరువులను అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ప్రైవేటు డీలర్ల వద్ద కూడా యూరియా రైతులకు అందుబాటులో ఉండేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రైవేటు డీలర్లు యూరియా కృత్రిమ కొరత సృష్టించినా, ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు : పట్టణంలోని ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయాధికారి వీ. రాము బుధవారం తనిఖీ చేశారు. రైతుల వద్ద అధిక ధరలు వసూలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలో డీఏపీ 36.4 మెట్రిక్ టన్నులు, యూరియా 76.2 టన్నులు, సింగిల్ సూపర్ ఫాస్పేట్ 100.25 మెట్రిక్ టన్నులు, అమ్మోనియం సల్ఫేట్ 86.85 టన్నులు, అన్నిరకాల కాంప్లెక్స్ ఎరువులు 342.55 టన్నులు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు.

ఉలవపాడు : ఎరువులు, పురుగు మందులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారిణి బీ తిరుమల జ్యోతి హెచ్చరించారు. బుధవారం మండలంలోని పలు ఫర్టిలైజర్స్ దుకాణాలను తనిఖీ చేశారు. మండలంలోని ఆర్బీకేలకు 40 టన్నుల, ప్రవేటు డీలర్స్ వద్ద 125 టన్నుల యూరియా నిల్వలు ఉన్నట్లు ఆమె చెప్పారు.

కందుకూరులో మున్సిపల్ కార్మికుల ప్రదర్శన

కందుకూరు, జనవరి 3: స్థానిక పారిశుధ్య కార్మికులు బుధవారం నుంచి సమ్మె నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి సబ్ కలెక్టరు కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు బీ సురేష్‌బాబు, సీఐటీయూ నాయకులు ఎస్‌ఏ గౌస్‌లు మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్క రించేవరకు సమ్మె కొనసాగుతుందన్నారు. ఈ నిరసనలో ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు డీ రామమూర్తి, మురళీ, వై. ఆనంద్‌మోహన్, కాకుమాని రమణమ్మ, పులి నాగేశ్వరరావు, మెండా మహేంద్ర, దార్ల శేషమ్మ, ఎద్దు కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

కావలిటౌన్ : మున్సిపల్ కార్మికులను ప్రభుత్వం వంచించిందని సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య పేర్కొన్నారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం కార్మికులు మున్సిపల్ కార్యాలయం వద్ద సమ్మెలో పాల్గొన్నారు. ఈ శిబిరంలో అంకయ్య మాట్లాడుతూ కార్మికులను పర్మినెంట్ చేస్తామన్న ముఖ్యమంత్రి హామీ ఇంతవరకు అమలు కాలేదన్నారు. కార్యక్రమంలో సీపీఐ నేత నాగరాజు, ఏఐటీయుసీ నేతలు పీ శంకర్‌కిషోర్, ఆదినారాయణ, గుంజి కిషోర్, తన్నీరు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. కాగా సీఐటీయూ ఆధ్వర్యంలో నేతలు పెంచలయ్య, కృష్ణమోహన్, యూనియన్ నేతలు తురకా శీనయ్య, రమేష్, ఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె 9వ రోజుకు చేరింది. బుధవారం సీఐటీయు ఆధ్వర్యంలో మరికొందరు కార్మికులు విధులను బహిష్కరించి స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. వీరికి మద్దతుగా మున్సిపల్ కౌన్సిలర్ సూరా బాస్కర్‌రెడ్డి సంఘీభావం ప్రకటిస్తూ శిబిరంలో రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీనతను వీడి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లేదంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సీఐటీయు, ఏఐటీయుసీ, సీపీఎం, సీపిఐ నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ల నాయకులు, పలువురు కార్మికులు పాల్గొన్నారు.



కందుకూరులో మున్సిపల్ కార్మికుల నిరసన ప్రదర్శన



కావలిలో సమ్మె చేస్తున్న మున్సిపల్ పారిశుధ్య కార్మికులు



ఆత్మకూరు : రిలే దీక్షలో కూర్చున్న కౌన్సిలర్ సూరా భాస్కర్‌రెడ్డి

ఇళ్ల స్థలాల కోసం గ్రామస్థుల ధర్నా



వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్థులు

ఉదయగిరి, జనవరి 3: మండలంలోని శకునాలపల్లి సచివాలయం ఎదుట బుధవారం బీసీ కాలనీ వాసులు ఇళ్ల స్థలాల కోసం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు కాకు వెంకటయ్య మాట్లాడుతూ కాలనీలో నివసిస్తున్న అనేక మంది నిరుపేదలకు ఇంటి స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి కరీముల్లాకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో షరుద్దీన్, నాగరాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ

అనంతసాగరం, జనవరి 3: స్థానిక ఫంక్షన్ హాల్‌లో బుధవారం ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి నూతనంగా మంజూరైన 122 మంది పెన్షన్ లబ్ధిదారులకు నగదు అందించారు. అనంతరం పలువురు పలు సమస్యలపై అర్జీలను విక్రమ్‌రెడ్డికి అందించారు. కార్యక్ర మంలో ఎంపీపీ సంపూర్ణమ్మ, ఎంపీడీవో మదుసుదన్‌రావు, సర్పంచ్‌లు, నాయకులు, అదికారులు పాల్గొన్నారు.

మర్రిపాడు: సోమశిల హైలెవల్ కెనాల్ పనులను ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టి తిరిగి వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తిచేస్తామని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వైఎస్ఆర్ పింఛను లబ్ధిదారుల సభలో మాట్లాడారు. తొలుత సావిత్రిబాయి పూలె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం పింఛన్ లబ్ధిదారులకు బ్రోచర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగమణి, మండల వైసీపీ కన్వీనర్ సుబ్బిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

సీతారామపురం: స్థానిక ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో బుధవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి, ఎమ్మార్వో సుధాకర్ రావు, ఈవోపీఆర్డి భార్గవి, ఎంపీపీ చింతంరెడ్డి పద్మావతి, వైసీపీ మండల కన్వీనర్ సుబ్బారెడ్డి, మాజీ జెడ్పిటిసి గురవారెడ్డి, ఎంపీటీసీ అల్లూరురాజు, జెసిఎస్ మండల కన్వీనర్ బాలినేని మాబయ్య, అబ్రహం మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సోమశిలలో 33.388 టీఎంసీల నీరు

అనంతసాగరం, జనవరి 3: సోమశిల జలాశయానికి ఎగువ నుంచి బుధవారం 31 క్యూసెక్కుల ప్రవాహం వస్తున్నట్లు అధికారులు తెలిపారు. డ్యాం పూర్తిసామర్థ్యం 77.988 టీఎంసీలకు గాను 33.388 టీఎంసీల నీరు నిల్వ ఉంది. దిగువ డెల్టాకు 2,550, ఉత్తర కాలువకు 250, దక్షిణ కాలువకు 20 క్యూసెక్కులు సరఫరా చేస్తున్నారు.

కరసేవకులకు సత్కారం

సంగం, జనవరి 3: మండలంలోని పలు గ్రామాల నుంచి 1990లో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అయోధ్యకు తరలిన కరసేవకులను బుధవారం స్థానిక సంగమేశ్వరాలయంలో ఘనంగా సత్కరించారు. కోటు కరుణాకర్‌రెడ్డి, టంగుటూరి గోపాలకృష్ణమూర్తి, కర్నాటి రవీంద్రరెడ్డి, వేమా మల్లిఖార్జునరావు, పి చంద్రశేఖర్‌రెడ్డి, కాలం బుజ్జిరెడ్డి, కాకు రఘురామ్ యాదవ్, కోటు అనిల్‌కుమార్‌రెడ్డి, కంఠాబత్తిన రవీంద్రరెడ్డి, వెన్నా శ్రీనివాసులురెడ్డి, శ్రీహరిరెడ్డి, కరుణాకర్ తదితరులు కరసేవకులుగా అయోధ్యకు వెళ్లిన వారిలో ఉన్నారు. వీరందరిని బీజేపీ సీనియర్ నాయకులు కర్నాటి ఆంజనేయలురెడ్డి, సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రంధి గోపీకృష్ణ, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉదయగిరి అభివృద్ధే ధ్యేయం : బొల్లినేని



మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేస్తున్న బొల్లినేని

ఉదయగిరి రూరల్, జనవరి 3: నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరి పట్టణంలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థ, రహదారులను మెరుగుపరిచేందుకు అధికారులు, పాలకులు చేపట్టిన చర్యలు శూన్యమని మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు పేర్కొన్నారు. బుధవారం ఉదయగిరి పట్టణంలోని యూనియన్‌రోడ్డు, గుంతబజార్, ప్రభుత్వ వైద్యశాల తదితర ప్రాంతాల్లో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ప్రజాదీవెన యాత్ర చేపట్టి ఇంటింటికీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి రాగానే ఉదయగిరి పట్టణంలో ప్రజల కష్టాలను తీరుస్తామన్నారు. ఉదయగిరి దుర్గంపైకి రోప్‌వే ఏర్పాటుచేసి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడమే తన ధ్యేయమన్నారు. యాత్రలో భాగంగా బొల్లినేని కుట్టుమిషన్‌పై దుస్తులు కుట్టి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ బయ్యన్న, టీడీపీ రాష్ట్ర రైతు కార్యనిర్వాహక కార్యదర్శి బీవీ రామారావు, నాయకులు రియాజ్, బొజ్జా నరసింహులు, నల్లిపోగు రాజా, ఓబులరెడ్డి, నరసింహా, సందానీ, సజిల్, శ్రీకుర్తి రవీంద్రబాబు, మాబాషా, శివకృష్ణ, ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థ పటిష్టతకు కృషి చేయాలి



సచివాలయ అధికారులకు సూచనలు ఇస్తున్న ఎంపీడీవో ఐజాక్‌ప్రవీణ్

ఆత్మకూరు, జనవరి 3: గ్రామాల్లో సచివాలయ వ్యవస్థ పటిష్టతకు సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు కృషిచేయాలని ఎంపీడీవో పి ఐజాక్‌ప్రవీణ్ సూచించారు. మండలంలోని మహిమలూరు, రామస్వామి పల్లి, చెర్లోయడవల్లి సచివాలయాలను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఈనెల 19వ తేదీన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని విజయవాడలో ఏర్పాటుచేస్తున్న సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 8న మండలంలోని అన్ని అంబేద్కర్ విగ్రహాలను అలంకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

డిజిటల్ అసిస్టెంట్‌లకు పదోన్నతులు కల్పించాలి

సంగం, జనవరి 3: గ్రామ సచివాలయ వ్యవస్థలో పనిచేసే అన్ని డిపార్ట్‌మెంట్లకు కల్పించిన విధంగానే పదోన్నతలు కల్పించాలని బుధవారం డిజిటల్ అసిస్టెంట్‌లు తహసీల్దారు నాగరాజుకు వినతిపత్రం అందచేశారు. పే స్కేల్ రూ. 34,580 ఇవ్వాలని వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో మండలంలోని సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

ఈవీఎంల వినియోగంపై అవగాహన



ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న ఆర్డీవో, తహసీల్దారు

సంగం, జనవరి 3: మండలంలోని దువ్వూరు గ్రామంలో ఆర్డీవో మధులత, తహసీల్దారు నాగరాజు ఓటర్లకు ఈవీఎం, వివి ప్యాట్‌ల వినియోగంపై బుధవారం అవగాహన కల్పించారు. త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో అవి ఏవిధంగా పనిచేస్తాయో ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

పంచాయతీ అభివృద్ధిపై గ్రామసభ

ఉదయగిరి, జనవరి 3: ఉదయగిరి పంచాయతీ గ్రామసభ బుధవారం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సామ్రాజ్యం అధ్యక్షతన జరిగింది. పంచాయతీ అభివృద్ధికి అవసరమైన తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈవో నరసయ్య, ఉప సర్పంచ్ ముర్తుజా, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ గడియాల్చీ ఎస్థానీ, వార్డుసభ్యులు శ్రీనివాసులు, రియాజ్, పెంచలయ్య, ఉప్పుటూరి హరి తదితరులు పాల్గొన్నారు.

రెండవ పట్టణ, రూరల్ సీఐలు బాధ్యతల స్వీకరణ

కావలి రూరల్, జనవరి 3: స్థానిక రెండవ పట్టణ సీఐగా కొండవీటి శ్రీనివాసరావు, రూరల్ సీఐగా కాటూరి శ్రీనివాస్‌గౌడ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. రెండవ పట్టణ సీఐగా పనిచేసిన అన్నంగి సుధాకర్‌ను గుంటూరు రేంజ్ వీఆర్‌కు బదిలీ చేసి, ఒకటవ పట్టణ సీఐగా పనిచేస్తున్న శ్రీనివాసరావును రెండవ పట్టణ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. అలాగే గతంలో ఒకటవ పట్టణ సీఐ గా పనిచేసి పామూరుకు బదిలీపై వెళ్లిన శ్రీనివాస్ గౌడ్ రూరల్ సీఐగా బాధ్యతలు స్వీకరించారు.

పెట్రోల్ బంకులో వసతులు కల్పించాలి

వరికుంటపాడు, జనవరి 3: స్థానిక పెట్రోల్ బంకులో వినియోగదారులకు అన్నిరకాల వసతులు కల్పించాలని వినియోగదారుల ఫోరం రాష్ట్ర ఎగ్జిక్యూటీవ్ సభ్యుడు చల్లగాలి వెంకటమోహన్ అన్నారు. బుధవారం జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న పెట్రోలు బంకులో వసతులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గాలి మిషన్ ఏర్పాటు చేయక పోవడంతో పాటు మరుగుదొడ్లు, తాగునీటి వసతి సైతం సక్రమంగా లేకపోగా కనీసం వసతులను తెలిపే సూచిక బోర్డులు కూడా కనిపించక పోవడం దారుణమంటూ మండిపడ్డారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి వసతుల ఏర్పాటుకు కృషి చేయాలని డిమండ్ చేశారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు డీ. మహేష్, పీ. మల్లికార్జున పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు

సీతారామపురం, జనవరి 3: నూతన సంవత్సరం సందర్భంగా సీతారామపురం గ్రామ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన సూపర్ సిక్స్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ సింగారెడ్డిపల్లి, సీతారామపురం క్రికెట్ జట్ల మధ్య బుధవారం సీతారామపురంలోని సబ్‌స్టేషన్ వద్ద జరిగింది. ఈ మ్యాచ్‌లో సీతారామపురం జట్టు పై సింగారెడ్డిపల్లి జట్టు గెలిచింది. గెలిచిన జట్టుకు టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి పిడుగు రమేష్ రూ. 10,116, రన్నరప్‌గా నిలిచిన సీతారామపురం జట్టుకు చప్పిడి వెంకటమ్మ రూ. 5,116 అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల క్లస్టర్ ఇన్‌చార్జి వెంగళశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి మండల ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు పెద్దగౌసు, పిడుగు మురళి, జయరాములు, తోట ఏడుకొండలు కార్యనిర్వహకులు, తదితరులు పాల్గొన్నారు.

యానాదిశెట్టి సేవలు మరువలేనివి!

● ప్రముఖుల నివాళి



యానాదిశెట్టి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న టీడీపీ నేతలు

కావలి,జనవరి3: మున్సిపల్, ఏఎంసీల మాజీ ఛైర్మన్‌గా, టీడీపీ పట్టణ అధ్యక్షుడిగా గ్రంధి యానాదిశెట్టి అందించిన సేవలు మరువలేనివని పలువురు రాజకీయ ప్రముఖులు కొనియాడారు. యానాదిశెట్టి సంతాప సభ బుధవారం బృందావనం కాలనీలోని కల్యాణ మండపంలో జరిగింది. రాజకీయాలకు అతీతంగా పలువురు ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ యానాదిశెట్టి తన రాజకీయ జీవితంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా తానున్నానంటూ సేవలు అందించారన్నారు. కావలి ఆర్యవైశ్యులకు గుర్తింపు తెచ్చారన్నారు. ఆయన కాంస్య విగ్రహాన్ని కావలిలో ఏర్పాటు చేయాలని తెలిపారు. కాంస్య విగ్రహ ఏర్పాటుకు ఖర్చును తాను భరిస్తానని టీడీపీ నేత కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి, మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పొంగూరు నారాయణ, మాజీ ఎమ్మెల్యేలు బొల్లినేని వెంకటరామారావు, కంభం విజయరామిరెడ్డి, జడ్పీ మాజీ ఛైర్మన్ చెంచలబాబు యాదవ్, కావలి టీడీపీ ఇన్‌చార్జి మాలేపాటి సుబ్బానాయుడు, రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి, బీజేపీ నేత జీ. భరత్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యం : బీఎమ్మార్



వృద్ధురాలికి పింఛన్ అందజేస్తున్న బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్యే ప్రతాప్

కావలి రూరల్, జనవరి3: ప్రజా సంక్షేమమే సీఎం జగనన్న లక్ష్యమని రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు పేర్కొన్నారు. స్థానిక ఎమ్పీడీవో కార్యాలయంలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం గ్రామీణ లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రతాప్‌రెడ్డిని ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేను చేయడంతోపాటు జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ బీఎమ్మార్ సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ జంపాని రాఘవులు, ఎంపీపీ ఆలూరి కొండమ్మ, ఏఎంసీ ఛైర్మన్ ఎస్. ప్రసాద్ యాదవ్, ఎమ్పీడీవో క్రిష్ణమోహన్‌రావు, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, వైసీపీ నేతలు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కనుమర్లపూడి నారాయణ, నాయుడు రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఆర్యవైశ్య నేతల సమావేశం



టీడీపీ ఆర్యవైశ్య నాయకులతో సమావేశమైన డూండి రాకేష్

కావలిటౌన్, జనవరి3: టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డూండి రాకేష్ బుధవారం పట్టణ ఆర్యవైశ్య నేతలతో సమావేశమయ్యారు. జనతాపేటలోని వాణిజ్య విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి తటవర్తి వాసు నివాసంలో జరిగిన సమావేశంలో పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, వాణిజ్య విభాగం నేతలు రాకేష్ దృష్టికి పలు సమస్యలను తీసుకెళ్లారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో వ్యాపారులు విసిగిపోయారని, తమకు రక్షణ కరువైందన్నారు. మరో 3నెలల్లో సమస్యలన్ని పరిష్కారమౌతాయని, రానున్న టీడీపీ ప్రభుత్వంలో వ్యాపారులకు ఢోకా వుండదని ఆశాభావం వ్యక్తపరిచారు. కార్యక్రమంలో నాయకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కోట రమేష్, వాయుగండ్ల వెంకటేశ్వర్లు, చవల మురళి, కర్జా ప్రభాకర్, దర్శి హరికృష్ణ, కోట బ్రహ్మం గుప్తా, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

నూతన సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లతో ఉద్యోగావకాశాలు

కందుకూరు : పైతాన్, మిషన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్ తదితర సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై పట్టుసాధిస్తే మంచి ఉద్యోగావకాశాలు లభిస్తాయని డీకోడ్ సాఫ్ట్ టెక్ సొల్యూషన్స్ సంస్థ సీఈవో ఎం. దత్తాత్రేయగౌడ్ తెలిపారు. స్థానిక ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో ట్రిపుల్‌ఈ మూడవ సంవత్సర విద్యార్థులకు పదిరోజుల పైతాన్ వర్క్‌షాప్‌ను బుధవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈ వర్క్‌షాప్‌లో మూడు సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లను క్షుణ్ణంగా నేర్పించటంతోపాటు వెబ్ పేజీలను, విండోస్ ఆండ్రాయిడ్ ఆధారిత అప్లికేషన్ల రూపకల్పన నేర్పుతామన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ కంచర్ల రామయ్య, టెక్నికల్ డైరెక్టర్ కె. విజయ్ శ్రీనివాస్, అకడమిక్ ఇన్‌చార్జి ఎస్ఎం మీరావలి, షరీఫ్, ఏడుకొండలు పాల్గొన్నారు.

పారిశుధ్య చర్యలు చేపట్టండి

కలిగిరి : ఆలయాల వద్ద పారిశుధ్య చర్యలు చేపట్టాలని పంచాయతీ అధికారులను భక్తులు కోరుతున్నారు. పట్టణంలో సాయిబాబా మందిరం, కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయాల వద్ద ప్రత్యేక వారాలతోపాటు పండుగ రోజుల్లో భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది.దీంతో పారిశుధ్య సమస్య తలెత్తుతుంది. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి చెంచుకృష్ణయ్య మాట్లాడుతూ ఆలయాల నిర్వాహకులు అన్నదానం, ఇతర కార్యక్రమాలు ఏర్పాటు చేసుకునేటప్పుడు, ఆ విషయాన్ని పంచాయతీ దృష్టికి తీసుకువస్తే తమ సిబ్బందితో ప్రత్యేక వాహనం సమకూర్చి పారిశుధ్య చర్యలు చేపడతామన్నారు.

రేపటి కనిగిరి సభను జయప్రదం చేయండి : ఇంటూరి



సమావేశంలో మాట్లాడుతున్న ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు : కనిగిరిలో శుక్రవారం జరగనున్న చంద్రబాబు బహిరంగ సభను జయప్రదం చేయాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో కందుకూరు పట్టణం, రూరల్ మండలాల కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రా కదలి రా... కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు రాష్ట్రంలో ఎన్నికల శంఖారావం పూరించారని, ఆ కార్యక్రమంలో భాగంగా తొలుత కనిగిరిలో శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు సభ జరుగుతుందన్నారు. ఈ సభకు కందుకూరు నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో తరలివెళ్లాలని కోరారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే దివి శివరాం, నియోజకవర్గ ప్రత్యేక పరిశీలకుడు మలిశెట్టి వెంకటేశ్వర్లు, గుత్తికొండ కిషోర్‌బాబు, దామా మల్లేశ్వరరావు, నార్నె రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

భూమి హక్కు యాజమాన్య చట్టాన్ని రద్దుచేయాలి

కందుకూరు : భూమి హక్కు యాజమాన్య చట్టాన్ని రద్దుచేయించాలని కోరుతూ న్యాయవాదులు బుధవారం ఎమ్మెల్యే మహీధరరెడ్డికి వినతిపత్రం అందజేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మామిళ్లపల్లి మల్లికార్జున, షేక్ షంషుద్దీన్‌ల ఆధ్వర్యంలో న్యాయవాదులు ఎమ్మెల్యేని కలిశారు. అనంతరం వారు మాట్లాడుతూ భూమి యాజమాన్య హక్కును నిర్ధారించే అధికారం మండల స్థాయిలో టైటిలింగ్ అధికారికి మాత్రమే ఉంటుందన్నారు. తక్షణం ఈ చట్టం రద్దుకు పోరాటం చేయాలన్నారు.

దుప్పట్ల పంపిణీ

చిట్రగుంట : హైదరాబాద్‌కు చెందిన శ్రీరామదూత ట్రస్ట్ నిర్వాహకులు బుధవారం పేద, దళిత గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కొండబిట్రగుంటకు చెందిన రావి విజయకుమార్ యాదవ్ చేతుల మీదుగా వీటిని అందచేశారు. కార్యక్రమంలో కొండబిట్రగుంట, పాతబిట్రగుంట గ్రామాల యువత పాల్గొన్నారు.

● **దుమ్ము లేవకుండా నీటి చల్లకం**

బోగోలు మండలంలో గ్రావెల్ అక్రమ తరలింపు జోరుగా సాగుతోంది. దీంతో కప్పరాళ్ల తిప్ప జాతీయ రహదారి ఎర్రదుమ్ముతో నిండింది. దీంతో ద్విచక్రదారులు, స్థానికులు ప్రమాదాల బారిన పడుతుండటంతో బుధవారం ట్యాంకుల ద్వారా నీరు చల్లారు.

ముగిసిన మేట్ల శిక్షణ

లింగసముద్రం : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మూడు రోజుల నుంచి జరుగుతున్న ఉపాధి పథకం మేట్ల శిక్షణ బుధవారం ముగిసింది. శిక్షణలో మస్టర్ల నిర్వహణ, కొలతల ఎలా తీయాలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏపీవో షేక్ సమీర్ బాషా, ఈసీ చిన కోటయ్య, పీఎఫ్‌టీ ఎం జక్రయ్య, టీఏలు ఆర్ రాజ్‌కుమార్, జీవీ రాఘవులు, కే మహేంద్ర, తదితరులు పాల్గొన్నారు.


వెంకటాచలం: సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళ్లర్పిస్తున్న వీసీ సుందరవల్లి


పొదలకూరు: పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు

వీఎస్‌యూలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు

వెంకటాచలం, జనవరి 3 : మండలంలోని కాకుటూరు వద్ద ఉన్న విక్రమ సింహపురి యూనివర్సిటీలో బుధవారం ఉమెన్ సెల్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వర్సిటీ వీసీ సుందరవల్లి, వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ రామ చంద్రారెడ్డి, లతీఫ్ కుట్టి, వర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ విజయానంద్‌కుమార్ బాబు, సీ శ్రీనివాసరాం, సీహెచ్ విజయ, డాక్టర్ ఆర్ మధుమతి, డాక్టర్ కే సునీత, డాక్టర్ టీ విమల, డాక్టర్ పీబీ సుచరిత, డాక్టర్ హనుమారెడ్డి, కుసుమ కుమారి కుట్టి తదితరులున్నారు.

● **గురుకుల పాఠశాలలో..**

మండలంలోని గొలగమూడి సమీపంలో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థినులకు వ్యాస రచన, వక్తృత్వ, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. సావిత్రిబాయి పూలే వేషధారణతోపాటు పలు కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దమ్ము కొండలరావు తదితరులున్నారు.

పొదలకూరు: స్థానిక పొదలకూరులోని సినిమా హాలు సెంటర్ వద్ద సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఊకోటి లక్ష్మీనారాయణ, నాయకులు తుమ్మల శ్రీనివాసులు, మస్తానయ్య, సిద్ధయ్య, పముజుల శంకరయ్య, సోమ భాస్కర్, చొప్ప వెంకటేశ్వర్లు, మాడ రాధాకృష్ణ, బత్తూరి మురళి, వెంపులూరి శ్రీనివాసులు, పేరిశెట్ట శ్రీనివాసులు, పైడాకుల సుధాకర్, మదిర సుబ్బారావు, మహిళా ఉపాధ్యాయులు కామేశ్వరి పాల్గొన్నారు.

బుచ్చిరెడ్డిపాళెం: స్థానిక మహిళా సంక్షేమ వసతి గృహంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొడాలి శర్మ అధ్యక్షతన సదస్సులో యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు జొన్నలగడ్డ ఝాన్సీ మాట్లాడారు ముందుగా పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ నటరాజ రాణి, పూలే విజ్ఞానకేంద్రం, కేవీపీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. కాగా, రెయిన్‌బో స్కూల్లో జరిగిన కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ పాల్గొని పలువురు ఉపాధ్యాయినులను సత్కరించారు.

మనుబోలు : స్థానిక ఎమ్మార్సీ భవనంలో ఎంఈవో శేషాద్రివాసు, ఉపాధ్యాయులు పూలే చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మనోజ్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి ఉట్ల రఘు, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ , మండల అధ్యక్షులు డేనియల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మభ్యపెడుతున్న ఆనం

రాపూరు(డక్కిలి) : వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామ నారాయణరెడ్డి చీకటి రాజకీయాలు చేస్తూ ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారని రాష్ట్ర కమ్యూనిటీ బోర్డు చైర్మన్, వెంకటగిరి నియోకవర్గ వైసీపీ ఇన్‌చార్జి నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం ఆయన రాపూరులో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీచేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వైసీపీ నాయకులు పాపకన్ను మధుసూదన రెడ్డి, పాపకన్ను దయాకరరెడ్డి, నెల్లూరు రవీంద్రారెడ్డి, పట్టాభిరామిరెడ్డి, నారసింహారెడ్డి వున్నారు.

● **రేపు సామాజిక బస్సు యాత్ర**

వైసీపీ సామాజిక బస్సుయాత్రను జయప్రదం చేయాలని నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన తెలుగుగంగ అతిథిగృహంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం బస్సుయాత్ర వెంకటగిరి నియోజకవర్గంలోకి అడుగుపెడుతుందని, పోలేరమ్మ గుడిలో పూజ అనంతరం వెంకటగిరి, డక్కిలి మీదుగా రాపూరుకు చేరుకొంటుందన్నారు. ఈ యాత్రలో మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొంటారని పేర్కొన్నారు.

మెరుగైన పాలనలో వైసీపీ విఫలం

పొదలకూరు : రాష్ట్ర ప్రజలకు మెరుగైన పాలన అందించడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందని కాంగ్రెస్ పార్టీ సర్వేపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పూల చంద్రశేఖర్ అన్నారు. బుధవారం మండల అధ్యక్షుడు విజయ బాబు ఇంటి వద్ద కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా కల్యాణపురానికి చెందిన వై మస్తాన్‌రెడ్డి నియమించారు ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ప్రెసిడెంట్ పంటా శ్రీని వాసులురెడ్డి, మండల ప్రెసిడెంట్ విజయబాబు, వేమయ్య, నెహమ్యా, ప్రమీల, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

డీఈవోకు సూక్ష్మచిత్రం బహూకరణ

ముత్తుకూరు, జనవరి 3 : సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి గంగాభవానీకి సూక్ష్మ చిత్రకారుడు సోమ పద్మారత్నం రావి ఆకుపై ఆమె సూక్ష్మచిత్రాన్ని రూపొందించి బహూకరించారు.

అరాచక పాలనను అంతమొందించాలి

కోవూరు, జనవరి3: రాష్ట్రంలో అరాచక పాలనను అంతమొందించాల్సిన బాధ్యత యువతపైనే ఉందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని శాంతినగర్‌లో బుధవారం ప్రతి అడుగు ప్రజల కోసమే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఒక్క అవకాశం పేరుతో ప్రజల్ని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన సీఎం జగన్మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలను అవస్థలకు గురిచేస్తున్నాడని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కోసం చంద్రబాబును సీఎంగా గెలిపించుకోవాల్సి అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఇంతా మల్లారెడ్డి, బాలరవి, నాటకరాని వెంకట్, ధారా విజయబాబు, అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఉయ్యూరు వేణు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు.

వెండి నందిపై కామాక్షితాయి



బుచ్చిరెడ్డిపాళెం: మండలంలోని జొన్నవాడ ఆలయం లో బుధవారం ఆదిదంపతులు మల్లికార్జునస్వామి, కామాక్షితాయి అమ్మవార్లు పెద్ద వెండి నంది వాహనంపై కొలువుదీరి గ్రామోత్సవంలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక పుష్పాలంకరణ, మంగళ వాయిద్యాల నడుమ నిర్వహించిన గ్రామోత్సవంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమానికి హైదరాబాదుకు చెందిన భక్తులు ఉభయదాతలుగా వ్యవహరించారు.

రాబోయే ఎన్నికల్లో టీడీపీని గెలిపించండి


వెంకన్నపాళెంలో మాజీ మంత్రి సోమిరెడ్డి

మనుబోలు, జనవరి 3: రాబోయే ఎన్నికల్లో ప్రజలంతా టీడీపీకి ఓటు వేసి గెలిపించాలని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కోరారు. మండలంలోని వెంకన్నపాళెం గ్రామంలో బుధవారం బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమిరెడ్డికి గ్రామ టీడీపీ నాయకులు హనుమంతనాయుడు, శేఖర్‌నాయుడు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ తిరిగి మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు గాలి రామకృష్ణారెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి పొన్నూరు రామకృష్ణయ్య, ఉపాధ్యక్షుడు మధునాయుడు, నాయకులు పచ్చిపాల రామిరెడ్డి, సాని వెంకటరమణయ్య, రాయపాటి కిరణ్, కలికి రమేష్‌రెడ్డి, చింతల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

● **వెంకటాచలం :** రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో అఖండ మెజార్టీతో అధికారంలోకి రాబోయేది టీడీపీ, జనసేన పార్టీల ప్రజా ప్రభుత్వమేనని సర్వేపల్లి నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. కసుమూరు, సర్వేపల్లి గ్రామాల్లో బుధవారం 8,9 క్లస్టర్‌లలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జిలతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు గుమ్మడి రాజాయాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు మావిళ్లపల్లి శ్రీనివాసులునాయుడు, మండల ఉపాధ్యక్షుడు చల్లా నాగార్జున్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వల్లూరు రమేష్‌నాయుడు తదితరులున్నారు.

నాబార్డు, వరల్డ్ బ్యాంకు సాయంతో

వైద్యరంగం అభివృద్ధి : కలెక్టర్


బుచ్చిలో 30పడకల ఆసుపత్రిని ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే తదితరులు

బుచ్చిరెడ్డిపాళెం, జనవరి3: నాబార్డు, వరల్డ్ బ్యాంకు సహకారంతో వైద్యరంగం అభివృద్ధికి నోచుకుంటోందని కలెక్టర్ హరినారాయణన్ తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి, నగర పంచాయతీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, కౌన్సిలర్ ప్రమీలమ్మ తదితరులతో కలిసి బుచ్చి సీహెచ్‌సీ ఆవరణలో నిర్మించిన 30 పడకల ఆసుపత్రి భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి మండలంలో రెండు పీహెచ్‌సీలు, ప్రతి సచివాలయం పరిధిలో విలేజ్ హెల్త్‌సెంటర్, ఓ ఎంఎల్ హెచ్‌పీని ఏర్పాటు చేసి, ప్రజలకు వైద్యసేవలు అందుబాటులోకి తీసుకువచ్చినట్టు తెలిపారు. కోవూరు నియోజకవర్గంలో పీహెచ్‌సీల అభివృద్ధికి రూ.3.59కోట్లను సీఎం మంజూరు చేసినట్టు ఎమ్మెల్యే ప్రసన్న తెలిపారు. బుచ్చి సీహెచ్‌సీ ఆవరణలో మాగుంట సుబ్బరామిరెడ్డి పేరుతో చేపట్టిన భవన నిర్మాణం పూర్తికి ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి రూ. 10లక్షలు ఎంపీ నిధులను కలెక్టర్‌కు అందజేసినట్టు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు నల్లపురెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, నగర పంచాయతీ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, తహసీల్దారు సుధీర్, ఎంపీడీవో నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

'జనంలోకి మనం'పై అవగాహన ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న పోస్టల్ శాఖ సిబ్బంది

ముత్తుకూరు, జనవరి 3 : పోస్టల్ శాఖ నిర్వహిస్తున్న జనంలోకి మనం కార్యక్రమంపై బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లూరు ఈస్ట్ సబ్ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు మాట్లాడు తూ పోస్టల్ శాఖ ప్రజలకు ప్రయోజనం కలిగించే పలు పథకాలను అమలు చేస్తోందని, వాటిపై అవగాహన పెంచుకుని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోస్టాఫీస్ నుంచి ప్రధాన కూడలి వరకు ప్రజలకు కరపత్రాలు పంచుతూ అవగాహన ర్యాలీ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పోస్టుమాస్టర్‌లు కరుణాకర్‌రావు, వల్లూరు ఉషారాణి, మెయిల్ ఓవర్ రఘురామరాజు తదితరులు పాల్గొన్నారు.



గ్రిద్దలూరు, ఊటుకూరులో వికసిత్ భారత్

సైదాపురం, జనవరి 3: మండలంలోని గ్రిద్దలూరు, ఊటుకూరు గ్రామాల్లో బుధవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటగిరి నియో జకవర్గం బీజేపీ ఇన్‌చార్జి ఎస్ఎస్ఆర్ నాయుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చర్య లు చేపట్టడం అధికారుల బాధ్యత అన్నారు. అనంతరం పథకాలపై అవగాహన కల్పించి కరపత్రాలు, క్యాలెండర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, మండల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

తోటపల్లిగూడూరు : పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం సహకరిస్తే మోడల్ స్కూల్‌గా తయారవుతుందని ఎన్టీఆర్ పరిశ్రమ అధినేత నాయుడు ఆదికేశవులరెడ్డి పేర్కొ న్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్ఎస్ఆర్ జడ్పీ హైస్కూల్‌లో బుధవారం ఆదికేశ వులరెడ్డి తండ్రి నాయుడు దశరథ రామిరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని, నాయుడు నాగమ్మ ట్రస్ట్ ద్వారా ఆ స్కూలు ఉత్తమ విద్యార్థులకు బహుమ తులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయుడు రియాజ్ అహ్మద్, ఎన్‌డీఆర్ కాలేజీ ప్రిన్సిపాల్ ధనుంజయరెడ్డి, వెంకట నర్సారెడ్డి, ఉపాధ్యాయులు బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడిగా నక్క శివ

వెంకటాచలం, జనవరి 3 : వెంకటాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మండలంలోని కసుమూరు పంచాయతీకి చెందిన నక్క శివను బుధవారం నియమిం చారు. సర్వేపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త పూల చంద్రశేఖర్, తిరుపతి పార్లమెంట్ జిల్లా కాం గ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంటా శ్రీనివాసులురెడ్డి కసుమూరు గ్రామానికి చేరుకొని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడిగా నియమించినట్లు నియామకపత్రాన్ని నక్క శివకు అందజేశారు. కార్యక్రమంలో విజయబాబు, వేమయ్య, ప్రమీల తదితరులున్నారు.

రేపు చలో విజయవాడ

వెంకటాచలం: సమగ్రశిక్షలో పని చేస్తున్న ఉద్యోగులందరూ ఈ నెల 5వ తేదీన చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా సమగ్ర శిక్ష జేఏసీ నాయకులు, సీఆర్‌పీలు డి మస్తానయ్య, టీ బాబు ఒక ప్రకటనలో పిలు పునిచ్చారు. 16 డిమాండ్లతో నిరవధిక సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని పేర్కొన్నారు.

జయహో సావిత్రిబాయి


డీఈవో కార్యాలయంలో పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీటీఏ నేతలు

తొలి ఉపాధ్యాయినికి ఘన నివాళి

నెల్లూరు (విద్య), జనవరి 3 : దేశంలో మహిళా విద్యకోసం విశేష కృషి చేసిన తొలి ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే ఆదర్శనీయురాలని జీసీడీవో టీ మమత తెలిపారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో బహుజన టీచర్స్ అసోసియేషన్(బీటీఏ) ఆధ్వర్యంలో సావిత్రిబాయి జయంతి వేడుకలను బుధవారం నిర్వహించారు. ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మమత మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను లెక్కచేయకుండా ఎన్నో అవమానాలను భరించి మహిళా విద్య కోసం సావిత్రిబాయి కృషి చేశారన్నారు. ఆమె ఆశయాల సాధన కోసం నేటితరం ఉపాధ్యాయినులు అత్యుత్తమ బోధన అందించి విద్యార్థుల ఉన్నతికి బాటలు వేయాలని పిలుపునిచ్చారు. బీటీఏ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పల్లం వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రతి ఏడాది ప్రభుత్వమే పూలే జయంతిని నిర్వహించాలని విజ్ఞప్తి చేసినా స్పందించకపోవడంతో తామే ఈ వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీటీఏ జిల్లా మహిళా కార్యదర్శి కే వాణిశ్రీ, నగర అధ్యక్షుడు షేక్ ఖాజారహం తుల్లా, రాష్ట్ర కార్యదర్శులు భాస్కరయ్య, తిరుపతయ్య, జిల్లా ఉపాధ్యక్షులు స్వర్ణ రమేష్, కోలా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

● కొండాయపాళెంలోని నగరపాలక ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి జయంతి నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు వక్తృత్వ, చిత్రలేఖన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు. హెచ్‌ఎం భాస్కర్ రావు, ఎంఎస్‌డబ్ల్యూ అధ్యక్షుడు మస్తాన్, ఉపాధ్యాయులు హరీష్, రాశి పాల్గొన్నారు.

● అక్కచెరువుపాడులోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి చిత్రపటానికి ప్రధానోపాధ్యాయురాలు వసంతలక్ష్మి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విద్యాకమిటీ సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జాతి సంపదను దోచుకునే పాలకులు

నెల్లూరు(వైద్యం): జాతి సంపదను దోచుకునే నాయకులు రాష్ట్రం, దేశంలో ఉన్నారని చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ నేతలు విమర్శించారు. సావిత్రి బాయి జయంతి సందర్భంగా బుధవారం నగరంలోని ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సమన్వయ కమిటీ నేత కటికాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చేతివృత్తిదారులను ఆదుకోవటంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయన్నారు. బీసీల అభ్యున్నతికి సావిత్రిబాయి ఎంతో కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో మనూరు భాస్కర్, గుంజి దయాకర్, అంకయ్య, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

చదువుల తల్లి సావిత్రిబాయి

నెల్లూరు(హరనాథపురం) : చదువుల తల్లి సావిత్రి బాయి పూలే అని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వుల్లిపాయల శంకరయ్య అన్నారు. ఆ సంఘం కార్యాలయంలో పూలే దంపతులకు నివాళులు అర్పించారు. పూలే దంపతుల విగ్రహాలను దేశ వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఏర్పాటు చేయాలని ప్రభుత్వాలను కోరారు.

వడ్డెర వృత్తిదారుల సంఘం నివాళి

సావిత్రి బాయి పూలే విగ్రహానికి వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ గుంజి దయాకర్ పూలమాల వేసి నివాళులర్పించారు. చదువుతోనే సమాజంలో మార్పు తీసుకురావచ్చని గ్రహించి పూలే దంపతులు అనేక పాఠశాలు ఏర్పాటు చేసి విద్యను అందించారని కొనియాడారు.

తమిళనాడును చూసి నేర్చుకో జగన్ : నారాయణ

నెల్లూరు, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : తమిళనాడు రాష్ట్రంలో పాలనను చూసి సీఎం జగన్ నేర్చుకోవాలని మాజీ మంత్రి, టీడీపీ సిటీ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ హితవు పలికారు. బుధవారం రాత్రి 51వ డివిజన్‌లో బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో షేక్ కరిముల్లా, తాళ్లపాక అనురాధ, ప్రశాంత్, సాత్విక్, అరవ కిషోర్ పాల్గొన్నారు.

టీడీపీని గెలిపించండి : కోటంరెడ్డి

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అభ్యర్థించారు. ఆయన చేపట్టిన ఒక్కడే-ఒంటరిగా కార్యక్రమం 23వ రోజు ఆర్అండ్‌బీ ఎస్‌ఈ కార్యాలయం నుంచి ప్రారంభమైంది. అధికారులు, ఉద్యోగులను కలిసి టీడీపీకి మద్దతివ్వాలని కోరారు.

శివయ్య సేవలో పొంగూరు నారాయణ

నెల్లూరు (సాంస్కృతికం), జనవరి 3 : నగరంలోని నవాబుపేట మల్లేశ్వరస్వామి ఆలయంలో బుధవారం మాజీ మంత్రి పొంగూరు నారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ఆయనకు అయ్యప్ప భక్తులు స్వాగతం పలికారు. వేద పండితుల ఆశీస్సులు అందజేశారు. అయ్యప్ప భక్తులు చేపట్టి శబరిమల యాత్రను నారాయణ ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జు కువ్వారపు బాలాజీ, కాకర్ల తిరుమల నాయుడు, యూనిట్ ఇన్‌చార్జులు సుబ్రహ్మణ్యం, నాగేశ్వరరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా రాజకీయాల్లో అనిల్ అట్టర్ ప్లాప్

● టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి


మాట్లాడుతున్న కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి

నెల్లూరు(వైద్యం), జనవరి 3 : మాజీ మంత్రి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ జిల్లా రాజకీయాల్లో అట్టర్ ప్లాప్ అయ్యారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తీవ్రంగా విమర్శించారు. బుధవారం టీడీపీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాటాడారు. అనిల్‌ను సిటీ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని, సీఎం జగన్ వద్ద సమస్యలపై మాట్లాడే దమ్ము ఎవరికీ లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో సిటీ నుంచి టీడీపీ నేత పొంగూరు నారాయణ బంపర్ మెజారిటీతో గెలవటం ఖాయమన్నారు. రాష్ట్రం యావత్తు ఉద్యోగుల ఆందోళనలతో అట్టుడికి పోతోందన్నారు. వారి సమస్యలను సానుకూలంగా పరిష్కరించటంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. మున్సిపల్ వర్కర్స్, అంగన్‌వాడీలు, సర్వశిక్ష ఉద్యోగుల ఆందోళనలకు టీడీపీ సంపూర్ణ మద్దతు తెలియచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షుడు మామిడాల మధు, మాజీ కార్పొరేట్ ఉచ్చి భువనేశ్వరీ ప్రసాద్, కువ్వారపు బాలాజీ, తిరుమల నాయుడు, ప్రశాంత్, జాకీర్, మహేంద్రరెడ్డి, పసుపులేటి మల్లికార్జున, రామగిరి సుబ్బు, సాయి పాల్గొన్నారు.

కంటి వైద్యుడు గోపాలకృష్ణకు సన్మానం

నెల్లూరు(హరనాథపురం), జనవరి 3 : నగరంలోని ప్రముఖ కంటివైద్యనిపుడు ఓ గోపాలకృష్ణను ఏపీ స్టేట్ గవర్నమెంటు రిటైర్డు ఉద్యోగుల సంఘం టౌన్‌హాల్లో బుధవారం ఘనం గా సన్మానించింది. ట్రెజరీ ఏటీవో సయ్యద్ అహ్మద్, వ్యవసాయశాఖ మాజీ జేడీ ఎస్‌వీ రమణారెడ్డి, మరో 25 మంది విశ్రాంత ఉద్యోగులను కూడా సత్కరించింది. సంఘం జిల్లా అధ్యక్షుడు ఐ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఏటా విశ్రాంత ఉద్యోగులను, సీనియర్ సిటిజన్లను సన్మానించటం ఆనవాయితీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి పీ వెంకయ్య పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి : కమిషనర్

నెల్లూరు(సిటీ), జనవరి 3 : నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి వాటికి అదనపు భద్రత సమకూర్చే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని కార్పొరేషన్ కమిషనర్ వికాస్ మర్మత్ అధికారులను ఆదేశించారు. బుధవారం నగరంలోని పలు పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ప్రతి కేంద్రంలో ఓటర్లకు కనీస సౌకర్యాలు అందుబాటులో ఉండాలన్నారు. శిథిలావస్థకు చేరుకున్న భవనాల స్థానంలో కొత్త వాటిని గుర్తించాలని సూచించారు. అనంతరం కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. కాగా, నగరంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష-2లో ఏడీసీ శర్మద పాల్గొన్నారు.

ష్రింప్ ప్రాసెసింగ్ టెక్నాలజీ పుస్తకావిష్కరణ

నెల్లూరు (విద్య), జనవరి 3 : నగరంలోని డీకే ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ష్రింప్ ప్రాసెసింగ్ టెక్నాలజీ అనే పుస్తకాన్ని బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డీ గిరి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ జువాలజీ, ఆక్వాకల్చర్ విభాగాల ఆధ్వర్యంలో మూడో సంవత్సరం డిగ్రీ విద్యార్థినులకు ఆరునెలల ఇంటర్న్‌షిప్‌ను విజయవంతంగా పూర్తి చేశామన్నారు. దీనిలో భాగంగా విద్యార్థినులు నేర్చుకున్న అంశాలను వివరిస్తూ జువాలజీ హెచ్‌వోడీ డాక్టర్ టీ రంజని, డాక్టర్ సీహెచ్ రమాదేవి, విద్యార్థిని మనోజ్ఞ కలిసి రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించామని చెప్పారు. ఈ పుస్తకం విద్యార్థినులకు కరదీపిక వంటిదని, ష్రింప్ పరిశ్రమలతోపాటు తర్వాత చదివే విద్యార్థులకు ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం పుస్తకాన్ని రచించిన ముగ్గురిని ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జువాలజీ అధ్యాపకురాలు హెచ్ స్వాతి, పీఆర్‌వో జోజి, సిబ్బంది పాల్గొన్నారు.

అయోధ్య రామయ్య అక్షతల పంపిణీ

నెల్లూరు (సాంస్కృతికం), జనవరి 3 : అయోధ్య రామమందిరం నుంచి వచ్చిన అక్షతలను బుధవారం త్యాగరాజ నగర్‌లో ఇంటింటికి పంచారు. తొలుత త్యాగరాజ స్వామి మందిరంలో బీజేపీ నాయకుడు మొగరాల సురేష్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇంటింటికి పంపిణీ చేశారు. కరసేవ చేసిన మలినేని చంద్రశేఖర్‌ను సన్మానించారు.

రాజరాజేశ్వరీ మాతా స్మరామి!

● శాస్త్రోక్తంగా ఉత్సవమూర్తికి ప్రాణప్రతిష్ఠ, నగరోత్సవం


అమ్మవారి ఉత్సవమూర్తి అభిషేకానికి తెస్తున్న కలిశాలు

నెల్లూరు (సాంస్కృతికం), జనవరి 3 : నగరంలోని రాజరాజేశ్వరి ఆలయంలో అమ్మవారి పంచలోహ ఉత్సవమూర్తికి ప్రాణ ప్రతిష్ఠ పూజలు బుధవారం శాస్త్రోక్తంగా జరిగాయి. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఉభయకర్తలుగా గ్రోసు సుబ్బారావు, సత్యలక్ష్మి దంపతులు వ్యవహరించారు. ఉత్సవమూర్తి నగరోత్సవం సాయంత్రం కనుల పండువగా జరిగింది. విశేష పుష్పాలంకరణ, మంగళ వాయిద్యాలతో పోస్టల్ కాలనీ నుంచి మాగుంట లే అవుట్‌లోని ఉభయదాతల నివాసం వరకు ఊరేగింపు సాగింది.

క్యాలెండరు ఆవిష్కరణ

రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయం తరఫున ప్రప్రథమంగా క్యాలెండరు ప్రచురించారు. దానిని బుధవారం విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి ఆవిష్కరించారు. ఆలయ చైర్మన్ రత్నం జయరామ్, రంగనాథస్వామి దేవస్థానం చైర్మన్ మంచికంటి శ్రీనివాసులు, నన్నపరెడ్డి పెంచలరెడ్డి, ధర్మకర్తలు, ఆలయ ఏసీ శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

వీపీఆర్‌కు శుభాకాంక్షల వెల్లువ

నెల్లూరు(హరనాథపురం), జనవరి 3 : రాజ్యసభ సభ్యుడు, వైసీపీ జిల్లా అధ్యక్షుడు వేమి రెడ్డి ప్రభాకర్‌రెడ్డికి నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. నగరంలోని ఆయన నివాసానికి జిల్లా నాయకులు చేరుకుని పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సత్కరించారు. సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, ఏపీ స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డి, పార్టీ జిల్లా ట్రెజరర్ రవీందర్‌రెడ్డి, నాయకుడు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి తదితరులు వేమిరెడ్డికి శుభాకాంక్షలు తెలియచేశారు.

'రెయిన్‌బో'కు రేపు సోలార్‌మ్యాన్ రాక

నెల్లూరు (విద్య), జనవరి 3 : సోలార్ మ్యాన్ ఆఫ్ ఇండియా, సోలార్ గాంధీగా పేరుగాంచిన ఐఐటీ ముంబయి ప్రొఫెసర్, ప్రముఖ సామాజిక కార్యకర్త చేతన్‌సింగ్ సోలంకీ శుక్ర వారం నగరంలోని రెయిన్‌బో పాఠశాలకు రానున్నారు. ఆ రోజు పాఠశాలలో జరిగే ఎంపవ రింగ్ టుమారో అనే కార్యక్రమానికి ఆయన అతిథిగా హాజరై సందేశం ఇస్తారని పాఠశాల డైరెక్టర్ పద్మా సుబ్రహ్మణ్యం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రొఫెసర్ సోలంకి కొన్నేళ్లుగా ఎనర్జీ స్వరాజ్‌యాత్ర పేరుతో దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఆయన సొంతంగా రూపొందించుకున్న సౌరశక్తితో నడిచే బస్సులో పర్యటిస్తున్నారని తెలిపారు.

దశరథరామిరెడ్డి అరెస్టు అన్యాయం

నెల్లూరు(వ్యవసాయం), జనవరి 3 : రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జ దశరథరామిరెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నట్లు రైతు సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు చిరసాని కోటిరెడ్డి, ఉపాధ్యక్షకార్యదర్శులు హనుమంతరావు నాయు డు, వెంకట రమణయ్య నాయుడు, గంగిరెడ్డి, వేణుగోపాలరావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పదేళ్లుగా రాయలసీమ జిల్లాలతోపాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు సాగు, తాగు నీటిపై రాజకీయాలకు అతీతంగా ప్రజా సంఘాలతో కలిసి పని చేస్తున్న దశరథరామిరెడ్డిని కుంటి సాకులతో అరెస్టు చేయడం అన్యాయమన్నారు. ఆయన్ను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అధిక ధరలకు ఎరువులను అమ్మితే లైసెన్స్ సీజ్ : ఏడీఏ

నెల్లూరు రూరల్, జనవరి 3 : వ్యవసాయ పనులు చురుగ్గా జరుగుతున్న ఈ సమయంలో ఎరువుల దుకాణదారులు ఎంఆర్పీ కంటే అధిక ధరలకు ఎరువులు అమ్మితే ఆయా దుకాణాల లైసెన్సులను సీజ్ చేసే చేస్తామని నెల్లూరు ఏడీఏ ఎన్ శ్రీనివాసులు, ఏవో ఎస్వీ నాగమోహన్ హెచ్చరించారు. మండలంలోని ఆమంచర్ల గ్రామంలో గల ఎరువుల దుకాణంలో ధరలను బుధవారం వారు పరిశీలించారు. స్థానిక రైతులతో మాట్లాడి ఎరువుల అమ్మకాలపై ఆరా తీశారు. నెల్లూరులోని పలు ఎరువుల దుకాణాలను కూడా ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ చేయాలి

నెల్లూరు(వ్యవసాయం): జిల్లాలో కల్తీ ఎరువులు, పురుగు మందులతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అధికారులు ఎరువుల దుకాణాలను తనిఖీ చేయాలని తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆలూరు వెంకటేశ్వర్లు చౌదరి ఓ ప్రకటనలో కోరారు. నకిలీ ఎరువులు, అధిక ధరలకు ఎరువులు అమ్మే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.


ఇరిగేషన్ ఇంజనీర్ల డైరీ, క్యాలెండరు ఆవిష్కరణ

నెల్లూరు(హరనాథపురం): ఇరిగేషన్ అసోసియేషన్ ఆఫ్ ఇంజనీర్స్ రూపొందించిన 2024 సంవత్సర డైరీలు, క్యాలెండర్‌ను ఎన్టీఆర్ తెలుగుగంగ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ కే హరి నారాయణరెడ్డి తన కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ఇరిగేషన్ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ పీ కృష్ణమోహన్, తిరుపతి క్వాలిటీ కంట్రోల్ ఎస్ఈ ఏ వెంకట రమణయ్య, చిత్తూరు ఇరిగేషన్ సర్కిల్ ఎస్ఈ పీ విజయకుమార్, ఆత్మకూరు ఇరిగేషన్ డివిజన్ ఈఈ ఆర్ వెంకటేశ్వర్లు, అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలుచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పత్రిక పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ కింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

నెల్లూరు ఏసీఎం	9985411424
నెల్లూరు ఏసీవో	9542727676
నెల్లూరు సిటీ	8179815202
నెల్లూరు రూరల్	8885688410
కోవూరు	8008894200





అందరి చూపూ జనసేన స్థానాల వైపే!

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో అటు రాజకీయ వర్గాలతో పాటు ఇటు ప్రజానీకం కూడా వచ్చే ఎన్నికల్లో జనసేన పోటీ చేయనున్న స్థానాల పై ఆసక్తి కనబరుస్తున్నాయి. టీడీపీ, జనసేన పొత్తు నేపథ్యంలో జనసేన ఎన్ని స్థానాలు కోరుతుంది, ఏయే స్థానాలు కోరుతుంది అన్న దానిపై అందరూ ఆసక్తి కనబరుస్తున్నారు. ప్రత్యేకించి బలిజ సామాజికవర్గం అధికంగా వున్న తిరుపతి, చిత్తూరు, మదనపల్లె అసెంబ్లీ స్థానాలతో పాటు రాజంపేట పార్లమెంటు స్థానంలో ఈ రెండు పార్టీల నిర్ణయం ఎలా వుంటుందన్న విషయమై ఇతరులతో పాటు టీడీపీ, జనసేన పార్టీల శ్రేణుల్లో కూడా ఆసక్తి నెలకొంటోంది. ప్రధాన పార్టీలు అభ్యర్థుల ఎంపికపై తీవ్ర స్థాయిలో కసరత్తు సాగిస్తున్న నేపథ్యంలో అన్ని వర్గాల్లో దీనిపై విస్తృత చర్చ నడుస్తోంది.

- తిరుపతి, ఆంధ్రజ్యోతి

తిరుపతి సీటు ఎవరికి?

వైసీపీ అధిష్ఠానం అసెంబ్లీ, ఎంపీ స్థానాలపై శరవేగంగా నిర్ణయాలు తీసుకుని ప్రకటించేస్తున్న సంగతి తెలిసిందే. దానికి సమాంతరంగా టీడీపీ అధినేత చంద్రబాబు సైతం అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా కొద్ది రోజులనుంచీ దీనిపై సమాలోచనలు సాగిస్తున్నారు. టీడీపీ, జనసేన పార్టీల నడుమ పొత్తు వున్న కారణంగా రెండు పార్టీల అధినేతల నడుమా స్థానాల సర్దుబాట్ల గురించి స్పష్టత రావాల్సి వుంది. అధినేతలు దానిపై కసరత్తు జరుపుతున్నట్టు సమాచారం. కొద్ది రోజుల్లో దీనిపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశముంది. అయితే ఆ లోపు దీనిపై జిల్లావ్యాప్తంగా చర్చ ఎక్కువైంది. ముఖ్యంగా జనసేనకు కేటాయించే స్థానాలపై జనం ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. తిరుపతి, చిత్తూరు, మదనపల్లె అసెంబ్లీ నియోజకవర్గాలు, రాజంపేట పార్లమెంటు నియోజకవర్గ పరిధుల్లో బలిజ సామాజికవర్గం బలంగా వున్న సంగతి తెలిసిందే. 2009 ఎన్నికల్లో చిరంజీవి ప్రజారాజ్యం తరపున తిరుపతి నుంచీ పోటీ చేసి గెలిచిన సంగతి తెలిసిందే. దీంతో ఈసారి పొత్తులో భాగంగా తిరుపతిని జనసేనకు కేటాయిస్తారన్న అంచనాలు పెరిగాయి.అలాగే పవన్ కళ్యాణ్ పోటీ చేయాలన్న డిమాండ్ కూడా జనసేన శ్రేణుల నుంచీ బలంగా వుంది. అయితే పవన్ కళ్యాణ్ పోటీ చేసే అవకాశాలు లేవు గానీ సీటు కోసం మాత్రం ఆ పార్టీ గట్టిగా పట్టుబడుతోందని సమాచారం. సీటు కేటాయించడానికి చంద్రబాబు సుముఖంగానే వున్నారని, కాకపోతే ఆ పార్టీ నుంచీ బలమైన అభ్యర్థి లేకపోవడాన్ని గుర్తు చేస్తున్నారని తెలిసింది. జనసేనకు కేటాయించాలంటే బలమైన అభ్యర్థిని అన్వేషించాలని, లేదంటే టీడీపీ నుంచే అభ్యర్థిని పోటీకి నిలపడం మంచిదని చంద్రబాబు భావిస్తున్నట్టు తెలిసింది. తిరుపతిలో టీడీపీకి ఎంత బలమున్నప్పటికీ, బలిజ సామాజికవర్గ ప్రాబల్యం వున్నప్పటికీ పోటీ చేసే అభ్యర్థి కూడా బలంగానే వుండాలని, అభ్యర్థిని ఆషామాషీగా తీసుకునే ప్రసక్తే లేదని చంద్రబాబు భావిస్తున్నట్టు సమాచారం. దీంతో తిరుపతి సీటు ఏ పార్టీ అభ్యర్థికి దక్కుతుందన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారుతోంది.

రాజంపేట పార్లమెంటు సీటుపైనా పెరిగిన ఆసక్తి

రాజంపేట పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని పుంగనూరు, మదనపల్లె, పీలేరు, రాయచోటి, కోడూరు, రాజంపేట, తంబళ్లపల్లి తదితర మొత్తం ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలోనూ బలిజ సామాజిక వర్గ ఓటర్లు గణనీయంగా వున్నారు. ప్రత్యేకించి పుంగనూరు, మదనపల్లె, పీలేరు, రాయచోటి, కోడూరు, రాజంపేటల్లో అత్యధికంగా వున్నారు. ప్రజారాజ్యం పార్టీ తరపున 2009లో కూడా ఇక్కడ డీకే ఆదికేశవులు కుమారుడు శ్రీనివాస్ పోటీ చేశారు. 2019లో టీడీపీ తరపున డీకే ఆదికేశవులు సతీమణి సత్యప్రభ పోటీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రాజంపేట ఎంపీ సీటును జనసేన గట్టిగా కోరే అవకాశముంది. తిరుపతి, చిత్తూరు అసెంబ్లీ సీట్ల తరహాలోనే ఇక్కడ కూడా జనసేనకు బలమైన అభ్యర్థులు ప్రస్తుతానికి అందుబాటులో లేరనే చెప్పాలి. డీకే ఆదికేశవులు కుటుంబం నుంచీ ఎవరైనా ముందుకొస్తే వైసీపీకి దీటైన పోటీ ఇవ్వడానికి ఆస్కారం వుంటుంది.బలిజ సామాజికవర్గంలో అత్యధికులు ఎలాగూ జనసేనకు మద్దతిస్తారు కాబట్టి రెడ్డి సామాజికవర్గం నుంచీ అభ్యర్థిని బరిలోకి దింపితే పోటీ హోరాహోరీగా వుంటుందని, గెలుపొందే అవకాశాలు కూడా వుంటాయని టీడీపీ, జనసేన పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. ఎన్నికలకు కేవలం రెండు నెలలు మాత్రమే వ్యవధి వున్నందున టీడీపీ, జనసేన పొత్తుకు సంబంధించి ఈ నాలుగు స్థానాలపై రాజకీయ వర్గాల్లోనూ, సామాన్య ప్రజానీకంలోనూ ఆసక్తి పెరుగుతోంది.

చిత్తూరుపైనా విస్తృత చర్చ

చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గంలో కూడా బలిజ సామాజికవర్గం రాజకీయంగా ప్రాబల్యం కలిగివుంది. ఇక్కడ కూడా టీడీపీ ఆ వర్గానికే ప్రాధాన్యత ఇస్తూ వస్తోంది. దీంతో ఈ సీటు కూడా పొత్తులో భాగంగా జనసేన పార్టీకి కేటాయిస్తారన్న ప్రచారం జరుగుతోంది. అయితే ఇక్కడ కూడా జనసేనకు బలమైన అభ్యర్థి దొరకడం కష్టంగా వుంది. కాకపోతే డీకే ఆదికేశవులు కుటుంబం నుంచీ ఎవరైనా జనసేనలో చేరి పోటీకి సిద్ధపడితే ఇబ్బంది వుండకపోవచ్చు. డీకే కుటుంబీకులు ముందుకు రాకుంటే జనసేనకు ఇక్కడ సీటు కేటాయించే అవకాశాలు తక్కువ.అయితే చిత్తూరులో ఎన్నికల రాజకీయాలు ఆఖరు నిమిషంలో అనూహ్యంగా మారడం పరిపాటి కావడంతో అక్కడ రానున్న రోజుల్లో ఏమి జరుగుతుందన్నది అంచనా వేయలేని పరిస్థితి నెలకొనివుంది.

మదనపల్లెలో అవకాశాలు అధికం

మదనపల్లె అసెంబ్లీ నియోజకవర్గంలో బలిజలు గణనీయ సంఖ్యలో వున్నారు. రాయలసీమ మొత్తం మీద జనసేనకు బలమైన నాయకత్వం వున్న నియోజకవర్గాల్లో ఇది మొదటిది. సొంత బలం కలిగిన గంగారపు రామ్‌దాస్ చౌదరి ఈసారి టికెట్ ఆశిస్తున్నారు. పార్టీ ఆవిర్భావం నుంచీ చురుగ్గా పనిచేస్తున్నారు. బలిజ సామాజికవర్గంతో సన్నిహితంగా మెలగడంతో పాటు సొంత కమ్మ సామాజికవర్గంలోనూ పట్టు కలిగివున్నారు. ఇక్కడ రెండు పార్టీలూ కలసి పనిచేస్తే గెలుపు సునాయాసం కానుంది. అనుకూలతలు అధికంగా వున్నందున ఉమ్మడి జిల్లాలో మదనపల్లె సీటు పొత్తులో జనసేనకే కేటాయిస్తారన్న అంచనాలు, ప్రచారం గత చాలాకాలం నుంచీ వున్నాయి. ఇక్కడ పొత్తు మీద జనసేనకు సీటు ఇస్తారా? ఇస్తే ఉమ్మడి అభ్యర్థిగా ఎవరికి అవకాశం వుంటుంది? ఏ సామాజికవర్గం నుంచీ అభ్యర్థి వుంటారు? అన్న అంశాలపై ఇపుడు తీవ్ర చర్చ నడుస్తోంది.



గూడూరులో రోడ్లను శుభ్రపరుస్తున్న కమిషనర్ వెంకటేశ్వర్లు, సిబ్బంది - సూళ్లూరుపేటలో వీధులు చిమ్ముతున్న మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు

పారిశుధ్యానికి పరిష్కారమేదీ?

సమ్మెలో మున్సిపల్ కార్మికులు
తిరుపతిలో ఎటుచూసినా చెత్త కుప్పలే
గూడూరులో చీపురుపట్టిన సిబ్బంది
సూళ్లూరుపేటలో పాలకవర్గం స్వీపింగ్

తిరుపతి,జనవరి 3 (ఆంధ్రజ్యోతి): "మీ సమస్యలు కళ్లారా చూశాను. మీరుచేసే ఈ పని ఏ ఒక్కరు చేయలేరు. మీకు ఎంత చేసినా ఎంత ఇచ్చినా తక్కువే'.... పారిశుధ్య కార్మికులనుద్దేశించి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్ చేసిన వ్యాఖ్యలు ఇవి. 'కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ సిబ్బందిని పర్మినెంట్ చేస్తామని టీడీపీ భ్రమ కల్పించింది. కానీ చేయలేదు. మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే అందరినీ పర్మినెంట్ చేస్తాం' అని అసెంబ్లీ సాక్షిగా ప్రతిపక్ష నాయకుడిగా వాగ్దానాలు చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చి ఐదేళ్లు పూర్తవుతున్నా కాంట్రాక్టు కార్మికుల జీవితాల్లో వెలుగులు రాలేదు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించమని వారు ఎన్నిసార్లు ప్రాధేయపడినా ప్రయోజనం కనిపించలేదు. ఇక చేసేది లేక సమ్మే శరణ్యమని భావించారు. రాష్ట్రవ్యాప్తంగా వారం రోజుల క్రితం సమ్మెలో ఉంటే, తిరుపతికి వచ్చే యాత్రికులను దృష్టిలో ఉంచుకుని మంగళవారం వరకు విధుల్లో పాల్గొన్నారు. బుధవారం నుంచి పనిముట్లు పక్కన పెట్టి ఆందోళనబాట పట్టారు. వీరికి తోడుగా సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు మద్దతు పలికారు.

● తిరుపతిలో పరిస్థితి అధ్వానం

పారిశుధ్య కార్మికుల సమ్మెతో తిరుపతిలో ఎక్కడ చూసినా చెత్తకుప్పలే కనిపిస్తున్నాయి. తీవ్రమైన దుర్వాసన వస్తోంది. తమ డిమాండ్లు పరిష్కరించేవరకు సమ్మె కొనసాగిస్తామని కార్మిక సంఘాలు చెబుతుండడంతో పరిస్థితి మరింత అధ్వానంగా తయారయ్యేలా ఉంది. దీంతో వ్యాధులు పొంచి వుండే ప్రమాదం లేకపోలేదు.గురువారం సమ్మె విరమించి విధుల్లో పాల్గొనాలని కార్పొరేషన్ డీసీ చంద్రమౌళీశ్వరరెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి కార్మిక సంఘ నాయకులను కోరారు. ఒకవేళ విధుల్లోకి రాకపోతే టీటీడీ నుంచి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకునే యోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. కాగా పారిశుధ్య కార్మికుల సమ్మె నేపథ్యంలో బుధవారం గూడూరులో మున్సిపల్ ఉద్యోగులు, కమిషనర్ రంగంలోకి దిగారు. రోడ్లను శుభ్రపరిచారు. స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు వస్తే బాగుంటుందంటున్నారు.సూళ్లూరుపేటలో మున్సిపల్ చైర్మన్ శ్రీమంత్ రెడ్డి, కమిషనర్ నరేంద్రకుమార్ కార్మికులతో చర్చలు జరిపారు.చర్చలు విఫలమవడంతో చైర్మన్ ఆధ్వర్యంలో కౌన్సిలందరూ చీపురు పట్టి బజారు వీధులను క్లీన్‌చేశారు.


తిరుపతి వీధుల్లో పేరుకుపోయిన చెత్తకుప్పలు

● చాలీచాలని జీతాలతో మేమెట్లా బతకాలి?

ఏ ఒక్క నెల జీతం రాకపోయినా తమ కుటుంబ ఆర్థిక పరిస్థితి వర్ణనాతీతమని, పెరిగిన ధరల కారణంగా జీతం కన్నా రెట్టింపు ముందు నెలలోనే అప్పులు చేయాల్సి వస్తుందని నిరసనలో ఉన్న కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. బాడుగ కట్టలేక, ఇల్లు గడపలేక, తిండీతిప్పలు సరిగా లేక, పనికి వచ్చేందుకు ఛార్జీకి లేక నడిచి రావాల్సి వస్తోందన్నారు. ఆరోగ్యం దెబ్బతిని ఈఎస్ఐ హాస్పిటల్‌లో చూపించుకోలేని పరిస్థితి ఉందన్నారు. చాలీచాలని జీతంతో కనీస వసతులు సమకూర్చుకోలేని స్థితిలో తామున్నామని, సెలవు తప్పనిసరైతే జీతం వదులు కోవాల్సిందేనని మధనపడ్డారు. ప్రభుత్వం కళ్లు తెరిచి కార్మికుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి సమ్మెను పరిష్కరించాలని యూనియన్ నాయకులు తులసీంద్ర, మురళి, రాధాకృష్ణ, విశ్వనాథం తదితరులు డిమాండు చేశారు.


తిరుపతి మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న పారిశుధ్య కార్మికులు


స్పందించకుంటే సీఎం ఇంటిని ముట్టడిస్తాం

● కలెక్టరేట్ ఎదుట అంగన్వాడీ సిబ్బంది బైఠాయింపు



తిరుపతి, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): తిరుపతి కలెక్టరేట్ ఎదుట బుధవారం అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు భారీ సంఖ్యలో బైఠాయించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కందారపు మురళీ మాట్లాడుతూ గత 23 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీ సిబ్బంది పట్ల సానుకూలంగా స్పందించి, వారి సమస్యలు పరిష్కరించని పక్షంలో ముఖ్యమంత్రి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. అంగన్వాడీ కార్యకర్తలు కోరుతున్న వేతనాల పెంపు, గ్రాట్యుటీ అమలు వంటివి న్యాయమైన కోరికలని ఆయన గుర్తు చేశారు. ఈనెల 5వ తేదీలోపు విధులకు హాజరు కాకుంటే ఉద్యోగాల నుంచీ తొలగిస్తామని సీడీపీవోలు హెచ్చరించడంపై ఆయన మండిపడ్డారు. అంగన్వాడీ కార్యకర్తల తొలగింపు సంగతి ఎలా వున్నా అధికారం నుంచీ వైసీపీ ప్రభుత్వాన్ని తొలగించడం మాత్రం ఖాయమని ఎద్దేవా చేశారు. కాగా జిల్లానలుమూలల నుంచీ 3500 మందికి పైగా అంగన్వాడీ కార్యకర్తలు తరలివచ్చి బైఠాయింపులో పాల్గొన్నారు.శిబిరంలో ఆటాపాటలతో, డిమాండ్లు నెరవేర్చాలన్న నినాదాలతో హోరెత్తించారు. అనంతరం కలెక్టరేట్ గేటు వద్ద ప్రభుత్వం పంపిన నోటీసు ప్రతులను తగులబెట్టారు. పలువురు సీఐటీయూ, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘాల నాయకులు పాల్గొని మద్దతు ప్రకటించారు.


తిరుపతి కలెక్టరేట్ ఎదుట బైఠాయించిన అంగన్వాడీ సిబ్బంది



20కి చేరిన కొవిడ్ కేసులు

● జాగ్రత్తలు పాటించాలంటున్న వైద్యులు

తిరుపతి సిటీ, జనవరి 3: తిరుపతి రుయాస్పత్రిలో కొవిడ్ కేసులు 20కి చేరుకున్నాయి.గత గురువారం వైద్యులు నిర్వహించిన ర్యాపిడ్ పరీక్షల్లో 4 కేసులు బయటపడగా... 7 రోజుల్లో ఆ సంఖ్య 20కి చేరింది.రుయాస్పత్రిలో ఏర్పాటుచేసిన కొవిడ్ పరీక్షాకేంద్రంలో బుధవారం నిర్వహించిన ర్యాపిడ్ పరీక్షల్లో 16మందికి పాజిటివ్ వచ్చినట్టు సమాచారం.వీరందరికీ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఐసోలేషన్ వార్డులో చికిత్స అందిస్తున్నారు.అయితే ర్యాపిడ్ పరీక్షల్లో కొవిడ్ పాజిటివ్ వచ్చిన వారిని అనుమానితులుగా మాత్రమే గుర్తించాలని అధికారులు చెబుతున్నారు.వీరికి ఆర్టీపీసీఆర్ పరీక్షలు చేసిన తరువాత వచ్చే ఫలితాలను బట్టి కొవిడ్ ఉందా లేదా అని నిర్ధారిస్తామంటున్నారు.అయితే అందరూ అప్రమత్తంగా ఉండాలని, కొవిడ్ నిబంధనలు పాటించాలని ప్రజలకు సూచిస్తున్నారు.

అప్పుల నుంచి బయటపడాలంటే బాబురావాలి : టీడీపీ



మద్దాలికండ్రిగలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

కోట, జనవరి 3 : అప్పుల ఊబి నుంచి బయటపడి రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనించాలంటే మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. మండల పరిధిలోని మద్దాలి పంచాయతీలోని మద్దాలికండ్రిగ గ్రామం లో బుధవారం 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం జరిగింది. స్థానికంగా ఉన్న దళిత, బీసీ కాలనీలలో ఇంటింటా తిరిగి టీడీపీ మ్యానిఫెస్టోను వివరించారు. గూడూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పాశిం సునీల్‌కుమార్ గతంలో ఎంతో అభివృద్ధి చేశారని మళ్లీ గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ సర్వోత్తమరెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు జలీల్ అహ్మద్, మధు యాదవ్, చంద్రయ్య నాయుడు, మురళి, వంశీ, భూపతి, కృష్ణయ్య, కోటేశ్వరరావు ఉన్నారు.

బాబు బహిరంగ సభ స్థల పరిశీలన



వెంకటగిరి, జనవరి 3: టీడీపీ అధినేత చంద్రబాబు ఈ నెల 9వ తేదీ వెంకటగిరికి రానున్నారు. తెలుగుదేశం పార్టీ తలపెట్టిన 'రా.. కదలిరా' కార్యక్రమంలో పాల్గొన నున్నారు. వెంకటగిరి - తిరుపతి రోడ్డు మార్గంలో బహిరంగ సభలో ప్రసగించ నున్నారు. ఇందుకోసం బహిరంగ సభా ప్రాంగణాన్ని, హెలీప్యాడ్ స్థలాన్ని బుధవారం మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, రాజానగరం మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ పరిశీలించారు. వారివెంట పార్టీ నాయకులు పులికొల్లు రాజేశ్వరావు, కేవీకే ప్రసాద్‌నాయుడు, శ్రీరామదాసు గంగాధర్, సుకుమార్, హేమంత్ చౌదరి, నానీ, చంటి తదితరులు ఉన్నారు.

పరిశుభ్రతకు సహకరించాలి

గూడూరు, జనవరి 3: పట్టణంలో పరిసరాల శుభ్రతకు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం పట్టణంలో మున్సిపల్ ఉద్యోగులు, కమిషనర్ చీపుర్లతో రోడ్లను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన రహదారి అయిన సంగం థియేటర్ నుంచి రైల్వేస్టేషన్ వరకు సుమారు కిలోమీటరు వరకు తనతోపాటూ తమ కార్యాలయ ఉద్యోగులు కూడా రోడ్లను శుభ్రపరిచారన్నారు. ఇదే తరహాలో స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు వచ్చి పరిసరాలను శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. దుకాణదారులు, ప్రజలు రోడ్లపై చెత్తవేయకుండా సహకరించాలన్నారు.

గంటలోపే పూర్తయిన జగనన్నకు చెబుదాం



అర్జీదారులు వీరే

ఓజిలి, జనవరి 3 : ఓజిలి మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో బుధవారం మండల ఇన్‌చార్జి ఎంపీడీవో మోహన్ ఆధ్వర్యంలో ఎంపీపీ అరుణమ్మ అధ్యక్షతన 'జగనన్నకు చెబుదాం'జరిగింది. ఈ కార్యక్రమం కోసం పంచాయతీ కార్యదర్శులు ఆయా పంచాయతీల పరిధిలో చాటింపు వేయించారు. కార్యక్రమాన్ని 10 గంటల నుంచి ప్రారంభించేందుకు అధికారులు నిర్ణయించారు. అయితే 12 గంటల వరకు కూడా ఎవరూ అర్జీదారులు రాకపోవడంతో కార్యక్రమాన్ని అధికారులు ప్రారంభించలేదు. ఈక్రమంలో ఒకే ఒక్క అర్జీదారుడు అధికారుల కోసం నిరీక్షించాడు. అనంతరం 12:10 గంటలకు కార్యక్రమాన్ని ప్రారంభించిన అధికారులు గంటలోపే కార్యక్రమాన్ని ముగించారు. ఎట్టకేలకు 15 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. అర్జీదారుల కోసం అధికారులు కూడా నిరీక్షించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు శివరామసుబ్బయ్య, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారు పాల్గొన్నారు. అర్జీదారుల కంటే అధికారులు, సిబ్బంది సంఖ్యే ఎక్కువగా ఉండడం గమనార్హం.

చెత్త తొలగించిన మున్సిపల్ పాలకవర్గం

వాహనాలను అడ్డుకున్న కార్మికులు



చెత్త తరలిస్తున్న ట్రాక్టర్‌ను అడ్డుకుంటున్న కార్మికులు

సూళ్లూరుపేట, జనవరి 3: పారిశుధ్య కార్మికుల సమ్మెతో మున్సిపాలిటీ చెత్తకుప్పలు పేరుకు పోయాయి. దీంతో మున్సిపాలిటీ అధికారులు, పాలక వర్గం స్పందించి చెత్త కుప్పలను తొలిగించేందుకు చర్యలు చేపట్టారు. మున్సిపల్ ఛైర్మన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి స్పదించి కమిషనర్ నరేంద్రకుమార్‌తో చర్చించి అత్యవసర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సంక్రాంతి పండుగ సైతం 10 రోజులే ఉండడంతో కార్మికులతో చర్చలు జరిపారు. చర్చలు విఫలం చెందడడంతో పాలకవర్గం, అధికారులు నడుంబిగించారు. ఛైర్మన్ ఆధ్వర్యంలో కౌన్సిలందరూ చీపురు పట్టి బజారు వీధులను క్లీన్‌చేశారు. స్థానిక పాండురంగ స్వామి ఆలయం నుంచి ఆర్టీసీ బస్టాండు వరకు చెత్తను తొలగించారు. ట్రాక్టర్లకు లోడుచేసి పేరుకుపోయిన చెత్తకుప్పలను తొలగించారు. అయితే చెత్త తరలిస్తున్న ట్రాక్టర్లను సీఐటీయూ నాయకులు, కార్మికులు అడ్డుకున్నారు. ఈ క్రమమంలో సీఐటీయూ నాయకులకు, కౌన్సిలర్ల నడుమ తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకొంది. ట్రాక్టరుకు అడ్డుపడి కార్మికులకు సీఎం జగన్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని నినదించారు. చెత్తను తొలగించే వారిని అడ్డుకోవద్దని కార్మికుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని ఛైర్మన్ నచ్చజెప్పడంతో కార్మిక నాయకులు అక్కడ నుంచి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షుడు కళత్తూరు శేఖర్ రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పెంచిన పెన్షన్ పంపిణీ



పెన్షన్ అందజేస్తున్న దేవసేనమ్మ, గోపాల్‌రెడ్డి తదితరులు

గూడూరు, జనవరి 3: స్థానిక వీరారెడ్డిపల్లిలోని జీఎస్ఆర్ పాఠశాలలో బుధవారం పెంచిన పెన్షన్‌లను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పొణకా దేవసేనమ్మ, వైసీపీ సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, బొమిడి శ్రీనివాసులు, బత్తిని విజయ్‌కుమార్, సాయి, సురేష్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించండి

సూళ్లూరుపేట, జనవరి 3: ప్రజా సమస్యల పై అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రత్యేక దృష్టిసారించాలని ఎంపీపీ అల్లూరు అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో తాగునీరు, ఎరువుల కొరత లేకుండా అధికారులు చొరవతీసుకోవాలన్నారు. తిరుపతికి బస్సులు నడిపేలా ఆర్టీసీ వారితో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామన్నారు. ఇన్‌చార్జి ఎంపీడీవో మురళికృష్ణ, తహ శీల్దార్ రవికుమార్, ఏవో కవిత, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఉమామహేశ్వరి, పీఆర్ డీఈ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

కర్నూలుపై కడప, అనంతపురంపై నెల్లూరు జట్ల విజయం

వెంకటగిరి, జనవరి 3: వెంకటగిరిలోని తారకరామా క్రీడా ప్రాంగణంలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్-14 మెన్ సౌత్ జోన్ ఇంటర్ డిస్ట్రిక్ క్రికెట్ మ్యాచ్‌లు బుధవారం ప్రారంభమయ్యాయి. గ్రౌండ్ - ఎలో కడప - కర్నూలు జిల్లా జట్లు మధ్య జరిగిన మ్యాచ్‌లో కర్నూలుపై కడప జిల్లా జట్టు 122 పరుగులు ఆధిక్యంలో విజయం సాధించింది. గ్రౌండ్-బీలో అనంతపురం - నెల్లూరు జిల్లాల జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో అనంతపురంపై నెల్లూరు జిల్లా జట్టు 132 పరుగులు ఆధిక్యంతో విజయం సాధించింది.

60 రోజుల ప్రణాళిక అంకితభావంతో కొనసాగించండి

నాయుడుపేట టౌన్, జనవరి 3 : పదో తరగతి పరీక్షలు మార్చి 18వ తేదీ నుంచి ప్రారంభం కానున్న దృష్ట్యా ఉపాధ్యాయులు 60 రోజుల ప్రణాళికను అంకితభావంతో కొనసాగించాలని డిప్యూటీ డీఈవో శివప్రకాష్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని లోతువాని గుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఈ విద్యాసంవత్సరం ముందుగా పరీక్షలు నిర్వహిస్తుండటంతో 60 రోజుల ప్రణాళిక పక్కందీగా కొనసాగాలన్నారు.

అవసరమైన పనులనే గుర్తించాలి

కోట, జనవరి 3 : గ్రామాల్లో ప్రజలకు అవసరమైన పనులనే చేపట్టాలని ఉపాధి హామీ పథకం ఏపీవో పూర్ణిమ కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉపాధి పనులపై క్షేత్ర సహాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీవో పూర్ణిమ మాట్లాడుతూ గ్రామాల వారీగా పనుల వివరాలను సేకరించాలన్నారు. నిర్లక్ష్యం చేస్తే సంబంధిత క్షేత్ర సహాయకులపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో టెక్నికల్ అసిస్టెంట్‌లు భాస్కర్, శాంతి, పరుశురామ్, తదితరులు ఉన్నారు.

స్కిల్‌హబ్‌లో ఉచిత శిక్షణా తరగతులు

గూడూరు, జనవరి 3: స్థానిక ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో రాష్ట్రనైపుణ్యాభి వృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్కిల్‌హబ్‌లో ఉచితశిక్షణా తరగ తులను నిర్వహించనున్నట్లు ఐటీఐ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీరాములు బుధవారం తెలిపారు. ఈ స్కిల్‌హబ్‌లో అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్, డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సులలో ఉచిత శిక్షణ అందించకున్నామన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు 9492578238, 8639835953, 9440168907 ఫోన్ నంబర్లను సంప్రదించాలన్నారు.

అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ



అక్షింతలు పంపిణీ చేస్తున్న బిరదవాడ మునిచంద్ర

పెళ్లకూరు, జనవరి 2 : అయోధ్య రాముడి అక్షింతలను మండలంలోని చిల్లకూరు, జీలపాటూరు గ్రామాల్లో బీజేపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బిరదవాడ మునిచంద్ర మాట్లాడుతూ అంక్షితలకు పూజలు చేసి ఈ నెల 22న అయోధ్యలో జరిగే పూజల సందర్భంగా తలపై వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల హరిబాబురెడ్డి, ఉప సర్పంచ్ సుజాత, ప్రవీణ తదితరులు ఉన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి

గూడూరు, జనవరి 3: వీఆర్ఏల సమస్యల పరిష్కారానికి ఈ నెల 5వ తేదీన మంగళగిరిలోని సీఎల్ఏ కార్యాలయం వద్ద నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని వీఆర్ఏల సంఘం నాయకుడు సుబ్బయ్య బుధవారం తెలిపారు. ఎన్నికలకు ముందు సీఎం జగన్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమాన్ని తలపెట్టామని వీఆర్ఏలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఆస్పత్రిలో పౌష్టికాహారం పంపిణీ

గూడూరు, జనవరి 3: స్థానిక ఏరియా ఆస్పత్రిలో బుధవారం ప్రగతిసేవాసంస్థ ఆధ్వర్యంలో డాక్టర్లు జనార్థన్‌రెడ్డి, రోహిణిల దాతృత్వంతో పేదలకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కడివేటి చంద్రశేఖర్, ధనుంజయరెడ్డి, శ్రీనివాసులు, దయాకర్, ప్రభాకర్, రాము, కుమార్ పాల్గొన్నారు.

షార్ 'స్థలాల్లో వెలసిన ఫ్లెక్సీల తొలగింపు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

సూళ్లూరు పేట, జనవరి 3: షార్ స్థలాల్లో వెలసిన ఫ్లెక్సీలను తొలగిం చేందుకు ఎట్టకేలకు షార్ అధికారులకు చొరవతీసుకొన్నారు. మూడు రోజుల క్రితం ఆంధ్రజ్యోతిలో 'షార్ స్థలాల్లో అధికార పార్టీ ఫ్లెక్సీలు' అనే శీర్షిక వార్త ప్రచురిత కావడంపై షార్ యజమాన్యం స్పందించింది. బుధవారం షార్ అధికారులు, మున్సిపాలిటీ సిబ్బందితో, సీఐటీఎస్ బలగాలతో వచ్చి హోలిక్రాస్ సర్కిల్ నుంచి షార్ సర్కిల్ సెంటర్ వరకు వెలసిన ఫ్లెక్సీలను తొలిగించారు.

సమాన పనికి సమానవేతనం ఇవ్వాలి







నాయుడుపేటలో పొర్లు దండాలతో నిరసన, గూడూరులో మోకాళ్లపై నిలుచుని నిరసన, వెంకటగిరిలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమ్మె

- నాయుడుపేట పొర్లుదండాలతో పారిశుధ్య కార్మికుల నిరసన
- చెత్త తరలింపు ట్రాక్టర్ అడ్డగింత
- గూడూరులో మోకాళ్లపై నిలుచుని నిరసన

నాయుడుపేట టౌన్, జనవరి 3 : పారిశుధ్య కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యవర్గ సభ్యులు చాపల వెంకటేశ్వర్లు కోరారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట పారిశుధ్య కార్మికులు సమ్మె నిర్వహిస్తున్నారు. ఈ సమ్మెలో భాగంగా బుధవారం పారిశుధ్య కార్మికులు, సీఐటీయూ నాయకులు పొర్లుదండాలు పెడుతూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు సమానపనికి సమానవేతనం ఇవ్వలేమని అది పగటికల అని వైసీపీ నేత అనడం సబబుకాదన్నారు. రాబోవు ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రావడం కూడా పగటికలేనని ఆయన హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో పారిశుధ్య కార్మికుల సంఘ నాయకులు వెంకటరత్నం, మధు, తేజ, మైలారి శ్రీనివాసులు, మస్తానయ్య, లక్ష్మమ్మ, శ్యామలమ్మ పాల్గొన్నారు. ● పారిశుధ్య కార్మికుల సమ్మెతో పట్టణంలో చెత్త నిల్వలు పేరుకు పోయాయి. దీంతో మున్సిపల్ అధికారులు వేరే కార్మికులతో ట్రాక్టర్ల ద్వారా చెత్తను తరలిస్తుండగా సమ్మెలో ఉన్న కార్మికులు అడ్డుకున్నారు. దీంతో ట్రాక్టర్ ట్రక్కులో ఉన్న చెత్తను కిందకు తోసి తిప్పిపంపించారు.

గూడూరు: మున్సిపల్ పారిశుధ్య కార్మికుల డిమాండ్‌లను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం మొండివైఖరి విడనాడాలని సీఐటీయూ నాయకులు కోరారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె బుధవారం 9వ రోజుకు చేరుకుంది. దీక్షాశిబిరం వద్ద పారిశుధ్య కార్మికులు, సీఐటీయూ నాయకులు మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులకు కనీసవేతనం రూ. 26వేలు అందజేయాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. పర్మినెంట్ ఉద్యోగులకు ఓపీఎస్ విధానాన్ని అమలుపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో శివకుమార్, రమేష్, కోటేశ్వరరావు, పెంచలప్రసాద్, సంపూర్ణమ్మ, రాఘవయ్య, శీనయ్య, కొండయ్య, అరుణమ్మ, పెంచలమ్మ, సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

వెంకటగిరి: సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు చేస్తున్న సమ్మె బుధవారం 9వ రోజుకు చేరింది. అదే సమయంలో బుధవారం నుంచి ఏఐటీయూ ఆధ్వర్యంలో సైతం మున్సిపల్ కార్మికులు అక్కడే మరో శిబిరం ఏర్పాటు చేసి సమ్మె ప్రారంభించారు. కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె ఆపేది లేదని యూనియన్ల నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కల్లూరి జాన్, రాజేష్, నరేష్, శ్రీను, వేణు, వెంకటయ్య, పి బాలకృష్ణయ్య, శివ, ఈశ్వరయ్య, సుదాకర్, శేకర్, చక్రీ, సీఐటీయూ నాయకులు ప్రసాద్, సుబ్బయ్య తదితరులు ఉన్నారు. ఇదిలా ఉండగా కార్మికుల సమ్మెతో పట్టణంలో ఎక్కడ వేసిన చెత్త అక్కడే ఉండిపోవడంతో పట్టణం కంపోస్టు యార్డులా తయారైయింది.

సూళ్లూరుపేట: సీఐటీయూ ఆధ్వర్యంలో సూళ్లూరుపేట మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు నిరసనకు దిగారు. సమస్య పరిష్కరించకుంటే సమ్మె ఆపేది లేదని స్పష్టం చేశారు. సీఐటీయూ నాయకులు లక్ష్మయ్య, అల్లెయ్య, సాంబశివయ్య, చంద్రశేఖర్, రమణయ్య, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను వంచించిన వైసీపీ : నెలవల



మాట్లాడుతున్న నెలవల సుబ్రహ్మణ్యం

నాయుడుపేట టౌన్, జనవరి 3 : రైతాంగాన్ని వైసీపీ ప్రభుత్వం వంచించిందని నాయుడుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. మండలంలోని భీమవరం గ్రామంలో బుధవారం రాత్రి బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నెలవల మాట్లాడుతూ గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశారేగాని ఆ కేంద్రాల ద్వారా రైతులకు ఎలాంటి మేలూ చేకూర లేదని అన్నారు. ఇటీవల సంభవించిన తుఫాను ప్రభావంతో నియోజకవర్గంలో రైతాంగం పూర్తిగా దెబ్బతిందని అయితే ప్రభుత్వం నుంచి వారికి ఎలాంటి సహాయ సహకారాలు అందలేదన్నారు. రాష్ట్రంలో మళ్లీ అభివృద్ధి జరగాలన్నా రైతాంగానికి మేలుచేకూరాలన్నా చంద్రబాబును మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అమృత సరళ, టీడీపీ నాయకులు అశోక్‌రెడ్డి, శ్రీరామ్‌ప్రసాద్, కిష్టయ్య, చక్రపాణి, సుంకర కృష్ణయ్య, రాజేంద్ర, పల్లెటి రమణయ్య, సుజాతమ్మ, సుగుణమ్మ, భవానీ, రమణారెడ్డి, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

సాధికార యాత్రను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న రాంకుమార్ రెడ్డి

వెంకటగిరిటౌన్, జనవరి 3: సామాజిక సాధికార యాత్ర జయప్రదం చేయాలని వైసీపీ జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయ కర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి కోరారు. బుధవారం స్థానిక ఎన్‌జేఆర్ భవన్‌లో విలేకరులతో ఆయన మాట్లాడారు. శుక్రవారం ఉదయం 10 లకు ఎన్‌జేఆర్ భవన్ నుంచి క్రాస్‌రోడ్డు, ఎన్‌జేఆర్ సర్కిల్, పాతబస్టాండ్, పాలకేంద్రం మీదుగా డక్కిలి, రాపూరు మద్దెలమడుగు సెంటర్ వరకు బస్సు యాత్ర సాగుతుందన్నారు. అక్కడి నుంచి రాపూరు బస్టాండ్‌కు పాదయాత్రగా వెళ్లి సమీపంలో బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. యాత్రకు 20మంది దాకా ముఖ్యమైన నేతలు విచ్చేస్తున్నారని తెలిపారు.

15వ వార్డులో గడపగడపకూ..

వెంకటగిరిటౌన్, జనవరి 3: వైసీపీ వెంకగటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి బుధవారం స్థానిక 15వ వార్డులో 'గడపగడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ దొంతు శారద తదితరులు పాల్గొన్నారు.

ఆగి ఉన్న లారీని ఢీకొన్న మరో లారీ

క్యాబిన్‌లో చిక్కుకుని డ్రైవర్ మృతి



మృతి చెందిన లారీ డ్రైవర్ హరి

వెంకటగిరి, జనవరి 3: ప్రమాదం జరిగి ఆగిఉన్న లారీని మరో లారీ ఢీకొంది. ఈ ఘటనలో ఓ డ్రైవర్ మృతిచెందాడు. పోలీసుల కథనం మేరకు.. పొదలకూరు నుంచి పిడకల లోడుతో ఓ లారీ తిరుపతికి బయలుదేరింది. వెంకటగిరి పట్టణం కాంపాళెం సమీపంలోని రాపూరు రోడ్డు మలుపు వద్ద తన లారీని ఓవర్ టేక్ చేసి వెళుతున్న కారును తప్పించబోయి ఎదురుగా ఉన్న కైవల్య నది వంతెన గోడను ఢీకొంది. దీంతో లారీ ముందు టైర్లు పగిలిపోయి అక్కడే ఆగిపోయింది. బుధ వారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది. అదే సమయంలో నంద్యాల నుంచి చెన్నైకి ఉల్లిపాయలతో వెళుతున్న లారీ తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో ఆగిఉన్న లారీని వెనుక వైపునుంచి అదుపుతప్పి ఢీకొంది. ఈ ఘటనలో లారీ క్యాబిన్‌లో చిక్కుకుని డ్రైవర్ హరి(45) మృతిచెందాడు. మృతుడిది కడప జిల్లా మైదుకూరు అరుంధతీ వాడగా గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని పూజారి మృతి



మృతిచెందిన పూజారి

తడ, జనవరి 3: గుర్తు తెలియని వాహనం ఢీకొని పూజారి మృతి చెందాడు. చిట్టమూరు మండలం పంత్రాంగం గ్రామంలోని శివాలయంలో చంద్రశేఖర్ అలియాస్ సుబ్రహ్మణ్యం (68) పూజా రిగా పని చేస్తున్నాడు. బుధవారం పనిమీద కొండూరుకు వచ్చాడు. అక్కడ పనిచూసుకొని తిరిగి వెళ్లే క్రమంలో రోడ్డు దాటు తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొని వెళ్లి పోయింది. ఆయన అక్కడికక్కడే మృతిచెందాడు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు సూళ్లూరుపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

33మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌తో టచ్‌లో ఉన్నారు

● కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్

తిరుపతి(తిలక్‌రోడ్), జనవరి 3: రాష్ట్రంలో 33మంది వైసీపీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌తో టచ్‌లో ఉన్నారని కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ చెప్పారు.షర్మిలను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్నానన్నారు. బుధవారం తిరుపతిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఇప్పటికే ప్రజలు కాంగ్రెస్‌వైపు చూస్తున్నారన్నారు. షర్మిల ధైర్యశాలి అని ఆమె పార్టీలోకి వచ్చిన తరువాత పదవి గురించి ఆలోచిస్తామన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని ఏపీకి ఇన్‌చార్జిగా వేయాలని అధిష్టానానికి సూచిస్తానంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. కొన్ని విషయాలు బయటకు చెప్పుకోలేని పరిస్థితి వుంటుందని, వీటిని ఆటో బయోగ్రఫీలో రాస్తున్నానని ఇందులో విస్మయం చెందే విషయాలు వెల్లడిస్తానన్నారు.

మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక సావిత్రిభాయి పూలే

- ఘనంగా సావిత్రిభాయి పూలే జయంతి
- పలు విద్యాలయాల్లో నివాళులు

నాయుడుపేట టౌన్, జనవరి 3 : మహిళల ఆత్మగౌరవానికి సావిత్రిబాయి పూలే ప్రతీకగా నిలిచారని మహిళా విద్యకోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని డిప్యూటీ డీఈవో శివప్రకాష్‌రెడ్డి అన్నారు. బుధవారం సావిత్రిబామి పూలే జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని లోతువానిగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో మునిరత్నం, ప్రధానోపాధ్యా యురాలు అన్నామణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిల్లకూరు: మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో బుధవారం సావిత్రిబాయిపూలే జయంతి నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలోని పారిచెర్లవారిపాళెం జడ్పీ ఉన్నత పాఠశాలలో 9మంది మహిళా టీచర్లను సన్మానించారు. చిల్లకూరు జడ్పీఉన్నత పాఠశాలలో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు కోదండరామ్, సుధాకర్ మాట్లాడుతూ విద్యతోనే స్త్రీకి విముక్తి కలుగుతుందని నమ్మిన గొప్పవ్యక్తి పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో వీవీకుమార్, చంద్రశేఖర్, మాధవయ్య, ప్రజేంద్రరెడ్డి, మంజుశ్రీ, సురేంద్ర పాల్గొన్నారు.

గూడూరు: స్థానిక ఆర్‌అండ్‌బీ కార్యాలయం సమీపంలోని పూలే దంపతుల విగ్రహాల వద్ద ప్రజాసంఘాల నాయకుల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. పూలే దంపతుల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాశిన భాస్కర్‌రెడ్డి, అరవ పార్వతయ్య, రవిరాఘవేంద్ర, విజయ్‌కుమార్, గోవిందనాయక్, సుబ్బ రామరాజు, విద్యార్థినులు పాల్గొన్నారు.

కోట: మండల పరిధిలోని విద్యానగర్ ఎన్‌బీకేఆర్ ఇంజనీరింగ్ కళాశాల, విద్యానగర్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ బాలికల గురుకులం, కోటలోని మండల పరిషత్ కార్యాలయంలో సావిత్రిబాయిపూలే జయంతి నిర్వహించారు. ఎన్‌బీకేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ విజయ కుమార్ రెడ్డి, బాలికల గురుకులంలో మహిళా ఉపాధ్యాయులు సావిత్రిబాయి చిత్రపటానికి పూల మాల లు వేసి నివాళులర్పించారు. కోటలోని మండల పరిషత్ కార్యాలయంలో ఉత్తమ ఉపాధ్యాయులైన శ్యామల, అనురాధ, పహపాజ్‌లను తహసీల్దారు పద్మావతి, ఎంపీడీవో భవానీ, ఎంఈవోలు మస్తానయ్య, శైలజ అభినందించారు.

వాకాడు: అంబేద్కర్ గురుకుల పాఠశాలలో వైస్ ప్రిన్సిపాల్ విజయకుమార్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. మహిళలకు శాలువాలుకప్పి ఘనంగా సన్మానించారు. ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో నసీమ్‌అలీని ఉపాధ్యాయులు సన్మానించారు. వాకాడు సెయింట్ పార్క్ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయురాలును మేనేజింగ్ డైరెక్టర్ సుమన్ సన్మానించారు.

నాయుడుపేట: బీసీ సంఘం సూళ్లూరుపేట నియోజకవర్గ అధ్యక్షుడు జువ్వలపాటి మస్తాన్ ఆధ్వర్యంలో నాయుడుపేట బస్టాండ్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన మహాత్మాజ్యోతిరావుపూలే - సావిత్రిబాయి పూలే విగ్రహాలకు బీసీ సంఘ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు బాలాజీ, ప్రతాప్, శివకుమార్, షరీఫ్, సులేమాన్, వినోద్, మునిశేఖర్, హైదర్‌అలీ, ప్రసాద్, హరీష్, ముని తదితరులు పాల్గొన్నారు.

సూళ్లూరుపేట: సూళ్లూరుపేటలోని జడ్పీ బాలికల పాఠశాలలో సావిత్రిబాయిపూలే చిత్రపటానికి అంజలి ఘటించారు. అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసీక్యూటర్ ప్రకృతి కుమార్ పాల్గొన్నారు. ● స్థానిక టీడీపీ కార్యాలయం వద్ద జిల్లా మహిళ నాయకురాలు విజయలక్ష్మి ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలేకి నివాళులర్పించారు. విద్యారంగానికి ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, టీడీపీ నాయకులు నాపా మునిరాజా, బండారు శారద, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.



కోటమండలం విద్యానగర్‌లోని బీసీ బాలికల గురుకులంలో సావిత్రిబాయి పూలేకి నివాళులు







నాయుడుపేటలో సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డిప్యూటీ డీఈవో శివప్రకాష్‌రెడ్డి ● నాయుడుపేటలో సావిత్రిభియి పూలే విగ్రహం వద్ద బీసీ సంఘ అధ్యక్షుడు ఆధ్వర్యంలో నివాళులు ● గూడురులో నివాళులర్పిస్తున్న హెచ్‌ఎం, టీచర్లు, . నాయుడుపేటలో ఉపాధ్యాయనీలు